వధోద్యోగులై యాయుధాగారంబున కాచుచున్న వారు; కావున నిట్లు చెప్పుమనియె నని చెప్పుము.

స్రగ్ధర.

వేవేగం జేయంబోలు ♦ విజయనగరపు ♦ న్వాటరాజ్యాభిషేకం
బీవేళ న్నాగధాత్రీ ♦ విభున కెలమినుం ♦ గ్వేశ్వరుల్సంతసింపన్
భావింప న్వీను లెల్లన్ బ్రబలక గృహములన్ ♦ భార్యలన్గూడి యాడన్
కావింప బోలుని ... ♦ ఘనవిజయపురీ ♦ తోరణ ఘోషంబు లెల్లన్॥

రాము— దేవా! ఇది వల్లమా దేవియంతిపురముగాని యాయుధాగారముకాదు.

పాప—(తేరి చూచి) ఏమి? ఇది యాయుధాగారముకాదా? మా సోదరియగు మల్లమాదేవి యంతిపురమా! (ఆలోచించి) సరియే రామా! ... ఏమియే జరిగినది. ఈరణసన్నాహప్రారంభంబున మన మాసోదరల బడయుట మంచిదే! ఇప్పుడు మనమామె దర్శనము చేసికొనవలయును.

రాము— చిత్తము. మహారాణివచ్చునంతకు, మన మీయభ్యంతర మందిరమున వేచియుందము.

పాప— (క్రీడాజలికిలం బఱచున్నాడు.)

రాము— ...నా! ... సమీపమున ... మునుగల ... వట్టినేలం జలికిలంబఱచున్నారు!

పాప— రామా! ... విజయాసమురులగు ... లాసనముం గూర్చుండకున్నారు! చూడు.

గీ. ... విజయరాముని ... ♦ వారి ధార
... నార్వం బ్రాం♦వృష్టి నాళి
అహాహా! దానికి జంఝూనిలహతి లేక
శౌర్యమొప్పియు భూపుని♦శాంతమనను॥ 11

రామ—దేవా! రంగరాయభూపాలునియుద్దేశ్య మదికాదు. సామదాన భేదదండోపాయచతురుండగు నామహారాజు చెలికాని వెంకయ్యను, నరసారాయని రాయబారమునకై హైదరుకడకు ... ...

పాప—(అర్థోక్తియందే లేచి యావేశముతో) ఓనిర్లజ్జాపసుప్రాయుడా! ఏమనుచున్నావు?

ఉ. సంధియటంచుఁబల్కెదవె? చాలును, పిన్నటనాటనుండియున్
సంధురసింహసామ్యులము చెల్మియొనర్చుము. వారు మేము గ
ర్వాంధులము రామరాజపుఁ హా! ... సంధియొనర్చినంతనే
బంధువులౌదుమే? యని ... బున, రా...కులంబువారికిన్॥ 12

చ. అలచెలికానివెంకియను నాహవ... ని, నాన్నృ... నిం
జెలిమి యొనర్చి, ర...గస్పృశ శేఖ... గా, వాలా
ఖులమతి బైసుమాతో ... గ, గమకి ... గా, మన్నజా
బలమున రామభూపతిని బాపెద స్వర్గపు దారిఁ జూపెదన్॥ 13

గీ. సంధిఁజేయ నరాతులిష్టపడిరి
బలగములు రంగభూపాలుఁ ...లంచుకొనుచు
బ్రతుకుదురు, ...డపాపలు ...ల గ
గాని, తప్పదు రామరాజ నిచాపు! 14

మాటిమాటికిని సమరగమనవిఘ్నము ... లగలిగా వదిపు? బంగారుపిడిగల్గి ... ప్రభావిభ్రమ ... రుచిరమగు నాకరవాలమునందిమ్ము. (పోఁబోవుచున్నాఁడు).

రాము—(పాదములపైఁబడి) దేవా! ఆగ్రహావిముక్తులై శాంతింపవలయునని ప్రార్థించుచున్నాను.

పాప—(అనాకర్ణితముగా) ఓయీ! నాఖడ్గము నొసఁగుట కింకను జాగు జేయుచున్నావేమి? అట్లగుచో రాజసముగల యెల్లవారి సేవకులు యజమానుల యాజ్ఞలను బట్టు ... పోలుదురు. నా యాయుధమును నేనే తెచ్చికొనియెద. ... తేనేల? (పోఁబో వును.)

రాము—(అడ్డముపోయి) దేవా! పాపారాయభూపాలకా! సంధి ప్రస్తావనమయిన బూర్ణముగవిని పొందు.

పాపా—(నిలిచి) సరే! దానినిమాత్రమే విన్నవింపుము. (కూర్చుండును.)

రాము- (చేతులుజోడించుకొని) చెలికాని నాకయ్యను, రసారాయని ప్రభువ గు యాండగు రంగారాయగారు హైదరుకడకు సంధికంపుచు, "ఓయీ! వెలమలు ధర్మపరులు, న్యాయమార్గప్రవర్తకులు, శత్రుండగు విజయరాముని క్రోధమున వికలచిత్తుండవై మాకు బగబూనుట పాడిగాదు. కాన పంపినను, జమాబందిలోన రాజమహేంద్రవరమున బుస్సీప్రభుప్రదర్శనమొనరింపనికి బొబ్బిలిపురీశ్వరుండగు రంగారాయని యనుంగుసోదరుండగు వేంగళరాయని వివాహమునకారణము. కప్పములు చనుకట్టి నిప్పరు నాల్గు రోజులకు చని పగలను. నుముఖుదయుడుజూడుము. పెద్దపాపల బడగొట్టి విడచిపొమ్మనుట న్యాయముకాదు.' అని మనవి చేయుమనెను.

పాపా— రామా! రంగారాయని కిదేటి వలె!

సీ. భయదపైశాచపీడిత న్యాధితునకు
నానుమన నల గోష్ఠసమితిగాక
విజయద ధనపిశాచపీడితునకు
హైదరుకేసరి యాహా నాకు॥

(తెర లేచును)

దవి! సూటుండకుము. చిరతరవిరోధక్రుద్ధుండగు నయను పాపారాయుడే నిలుపుము ముసుపగలడు.

రాము— ఏమిది? దేవిమల్లమాదేవి, బాష్పావృతనేత్రయై పరిచారికా సహితయై యిటువచ్చుచున్నది. ఏమి యప్రియము వినబడునోకదా!

చిరక్రోధప్రదీపములగు పాపారాయక్రోధాగ్నికణములు [illegible]
వాక్యేంధనంబుల రప్పలొత్తాలి నూడకుంటునా?

(అప్పుడు మల్లమదేవియు. వేంకటలక్ష్మియుఁ బ్ర॥)

మల్ల — (కన్నుల నీరునించుచున్నది)

వేంక — (తుడుచుచు) దేవీ! విచారింపకుము. చిరకాలవిరోధక్రుద్ధుండగు నీయనుజుండు పాపారాయఁడే [illegible] ముడుపఁగలఁడు.

మల్ల — వేంకటలక్ష్మి! అదియెప్పుడు జరుగునో చిన్నబుచ్చుచు టెట్లు? ప్రాణేశ్వరుండు సాధుపైసాధువు నడపుచుఁ గాలయాపనముఁ జేయుచున్నాఁడేమి! విజయరామునియందు ధాగుర నాకన్నులఁజూచుట తటస్థించునా? చేసి నా సోదరునికి [illegible] పోమ్మ.

వేంక — అమ్మా! ఇదిగో, ఇదిగో. (ఇదలు నడచుచున్నారు)

మల్ల — చేరి! తమ్ముని క్రోధ [illegible] నా మనోవ్యధ కొంత తీఱినట్లయినది. నారాణిన [illegible] కెఱింగింపుము.

వేంక — (పాపారాయనుసమీపించి) జయము జయము కుమారా!

పాపా — (వినకయే) రామా! [illegible] గారాయా కిఁట [illegible]!

(గీ॥ భయదపైశాచపీడిత ♦ వ్యాధితునకు
అనుపద్యమును మఱలఁ జదువుచున్నాఁడు.)

మల్ల — వేంకటలక్ష్మి! తమ్ముఁడు క్రోధపరవశుఁడై మనలఁజూడకున్నాఁడు. అయిననేమి? నాకతనిక్రోధమే పరమానందదాయకముగ నున్నది. అది యనుభవమునకువచ్చు టెన్నఁడో కదా!

వేంక — దేవీ! అది యచిరకాలమునకే ఫలింపనై యున్నది.

పాపా — (క్రోధముతో) రామా! [illegible] సంధిచేయుటకై బావగారు చెలికాని వెంకయ్యను, నరసారాయుని నెన్నఁడు పంపిరి?

రాము— దేవా! ఈపాటికి వారు తిరిగి వచ్చుచుందురు.

పాప—(క్రోధముతో) అట్లయిన నిదిగో వినుము. సంధితో నాకు నిమిత్తము లేదు.

మ. బలవంతంబుగ రామభూమిపతి సుంభద్యాడనత్యోశికిన్
బలివాలాంగ నుటంబు వచ్చి, కలనన్ ♦ ప్రైశాచి క్రౌర్యయున్
బలిభుక్కోటిబలాకసంఘములు, క్రవ్యాదవర్గ, వేడ్క క్రొన్నెత్తుటన్
బలితారాతివిలుంఠీకరలస♦ద్వాలంబునన్ జీల్చెదన్॥ 16

మల్ల—తమ్ముడా! నా క్రివణపుటంబుల కాపలుకు లెంత చల్లగ వినబడినవి. మరియొక్క మారా పలుకులాడుము.

పాప— (వికటముగ) రామా! చూడు

మ. "బలవంతంబుగ" (అను పూర్వోక్తపద్యమును జదువును)

కాపుస. 'సిద్ధపడే సంగ్రామంబున కురికెదను. (పరువెత్తి, స్మృతిని గుంచి) అహా! నను సోదరీ యాశీర్వచనము నంద నలయుననిగదా యిటకు వచ్చియుంటిని. నామనంబు వికరభండ నంబునకు నొందిరిప చున్నది రామా! ఇంకను, సోదరివచ్చు టకు జాగుసేయుచున్నదని'

రాము— నా! యిది చాలకాలమునకింతదనుక వచ్చియుండిన సోదరిని మీరు క్రోధావేశమునను ప్రక్షింపకుండుడీ.

పాప—(పరికించి) సోదరీ! అట్లనా! అట్లయిన సోదరియెడల నేను పరాధన మనియేమి చుచున్నది. (సమీపించి) అక్కా!

గీ. రాక్షసావళిపై రామ♦భూవిభుండు
కత్తిగట్టినఁ బ్రతిసేయఁ♦గా నెఱుఁగక
యతినిరర్థకుఁడను పాప♦యాఖ్యుఁ డిదిగొ!
ప్రణుతులిడు, సోదరీ! కొను ♦ ప్రముదమంద॥ 17

(నమస్కరించును.)

ఘు—తమ్ముఁడా! చిరంజీవివై నీసోదరికిఁగల్గిన యీయవమానమును [illegible] ను వారించి నిపగఁదీర్చికొమ్ము.

పాపా—అక్కా! క్రొత్తఁగా మన కవమానముకల్గినదా! చూఁడు

గీ. మందుఁడగు రామరాజను మానహీనుఁ
డడఁగి మనలపై నపుడె తాఁగ [illegible]గనై
విధికృతవ్యసనోద్ధతిఁ [illegible]ప్పితులమగుచు
పందెమునఁ గోడిచేతనుఁబట్టినాఁడు! 18

వేంక—కుమారా! ఆక్షీణభుజప్రతాపవిస్ఫురితసకలావనీనాథుండవగు నీకుసోదరియై [illegible] సామ్రాజ్యపట్టభద్రుండగు [illegible] రాజ చంద్రుని సతీతిలకమై సకలనారీమండలంబునకు శిరోభూషణమగు మల్లమాదేవి యిప్పుడు క్రొత్తఁగా నవమానము నొందియున్నది.

పాపా—సోదరీ! అది యెట్లు?

ఘు—దాసీ! నా యవమానము నెట్లు నోటవచింతు?

వేంక—కుమారా! వినుము, సహోదరియగు మల్లమాదేవి పుత్త్రుండగు విజయరామునకు నాల్గుదినముల క్రిందట నొక రాయబారము నంపెను.

పాపా—(ఆత్రముతో) ఆసందేశమేమని?

వేంక—వినుఁడు—"ఓ విజయరామా! సోదరుని తలఁచి [illegible] యీ [illegible]కు [illegible]ము. [illegible] నాథ [illegible] వయోజ్యేష్ఠుండవు. బంధువులు [illegible] పోరాటము [illegible]. తొల్లి జయచంద్రుని [illegible] మనరాజ్య [illegible] ప్రభుసమాక్రాంతమగుటకు [illegible] సాటియాంధ్రరాజునకు వైరివై మ్లేచ్ఛసేవ కేలఁగడంగెదవు? నేను పూసపాటివారి [illegible] రావువారింటిని మెట్టి నింటఁగను [illegible]. నాకుఁ [illegible] రక్షింపుము. నిసోదరిని [illegible]ము—"అని

పాపా—అకటా! వనితలెంత ప్రకృతిభీరువులు.

క॥ మగవార లెంతశూరత
నగ [illegible] యసహాయ [illegible]
[illegible]
[illegible] చేయుచుం[illegible] న్యూనత లేక [illegible]॥ 19

[illegible] వాడేమను [illegible] మాట [illegible]

మో—అవధరి [illegible] అం [illegible] నా క్రూరకర్ముడంపిన ప్రత్యుత్తరమిది. "[illegible] వలియలా [illegible] కాని, యట్లగుట యసంభవమైన [illegible] విజయరాముని [illegible] వాయ [illegible] బ్రతుకు టరిది. [illegible] పుటసద్ధము. [illegible] భృతిగా వైధవ్యదుఃఖము [illegible] నట్లు [illegible] దనము."

పాపా—(రోషము [illegible]) [illegible] ర్వారగర్వప్రమత్తహృదయ! అనివారి [illegible] మూర్తి! విజయరామహతకా!

శా॥ నాల్కా [illegible] నైర్ఘృణ్యముంబూని, యీ
పల్కుల్ [illegible] యటరా! పాపాత్మ! నీపై నిదే
[illegible] దృసూ [illegible]
[illegible] రాజభూతాధమా! ॥ 20

[illegible] యాచం లుని

భూత [illegible] కినులకు బలి [illegible] చ్చెదను.

మ— నాయనా! [illegible] కార్యము నెఱంగి మఱి యొనర్పుము.

పాపా—(పినుకు [illegible] ఖడ్గమున [illegible]) [illegible] ఎఱుగవా [illegible] కాలమైనది

మ—తమ్ముడా! దానికిప్పుడు క్రొత్తగా విచారమెందులకు. విధి యెట్లు జఱుగవలసియున్నదో యట్లు జఱుగవలయునుగదా!

పాపా—నాఁడు కోడిపందెములాడునప్పటి పోరాటంబున నే జరిగియుం డవలసిన విజయరామునిమృతి బావగారి కృపారసమువలన నేఁటిదాఁ నిలిచిపోయినది. దాని కేమి? సేనానులకు విచారించుటలేదు; కాని

సీ॥ తతవైరికాంతార ♦ దావానలుం డల్ల
బలుఁడైన రంగభూ ♦ పాలుఁ డుండ
పూసపాట్యన్వయాం ♦ భోధిని డబమగు మా,
రిహి వల్లువెంగళ ♦ రాయఁ డుండ
వైరిసేనాంచిత ♦ వారదపంక్తజం,
ఝూనిలుం డైన ధ ♦ ర్మాఖ్యుఁ డుండ
నారసింహోగ్రరూ ♦ ఘోరు తేజమైన,
యతిబలినరసరా ♦ యాఖ్యుఁ డుండ
రౌద్రరూపి రామానపాక ♦ రాయఁ డుండ
బలులిఁకను నేదటో మహీ ♦ పాలుఁ డుండ
హీనుఁ డగు నొక్క నష్టబూ ♦ జాని చేత
దిక్కుమాలినదానవై ♦ తిటువడ ॥ 21

మ—(ఏడ్చుచు) తమ్ముఁ ! శౌర్యవిహీనులైన వారందఱు నున్న నేమి ఫలము? ఇఁక నే నాక్రోధము తీర్చువాఁడవని నమ్మియున్నాను! నీవుకూడ పిరాశను సూచించితివేని నాకిఁక ప్రవేశ మేగతి.

వేంక—హరిహరీ.

పాపా—(రోషము నభినయించి) ఓసీ గారాయిపక్కీ! బొబ్బిలి సామ్రాజ్యలక్ష్మి! పాపారాయభగిని నువిచారమేల? ఇదిగో వినుము.

ఉ. " కుంకుమబొట్టువోయినను ♦ గొంటెసిభృత్ కేనునిత్తు, న
కుంకితనంపువాతజన ♦ గోమలగాత్రిరో!" యన్న యట్టియా
పంకిలచిత్తునాల్క పరి ♦ పంథులుసూడఁగ గోసి కోస
నంకకుఁ దెచ్చిచూపెదను ♦ వారిజపత్రవిశాలలోచనా॥ 22

మ—తథాస్తు. దీనిని దవతలు పాలింతురుగాక.

(తెరలో కలకలము.)

(అందఱు భయముతో నాలకించుచున్నారు)

(మఱలఁ దెరలో)

శ్రీ సకలసైన్య "నాయకులారా! సైనికులారా! ఇటు వినుఁడు.

గీ. చలగి యాయుధములఁ దాల్చి ♦ సద్ధముగుఁడు
దుష్టపాపలసతులపైఁ ♦ బ్రేమవిడుఁడు
వసుధఁ గాలము చెల్లిన ♦ వారి కెల్ల
సద్ధమై వచ్చె యుద మిదె ♦ శక్తిని గాన॥ 23

పాప — ఏమది!

(కించుకి తత్తరముగఁ బ్రవేశించి)

కించు — జయము! జయము!! పాపరాయాగ్రణి జయము!!!

పాప — ఏమిరా! ఏమది?

కించు — ఏమి! రంగారాయభూపాలకుని యనుజ్ఞ నవధరింపుఁడు.

పాప — అవహితుఁడనై యున్నాను.

కించు — "చెలికాఁడ వెంకయ్య! వరిసారాయల రాయబారంబులు విఫలంబు లయ్యెఁ గావున యుద్ధమె స్థిరపరుపఁబడినది. శత్రువులు రాజాను కోటను వచ్చుచుండుటచే పాపారాయఁడు దెబ్బటఁగాచియుండు నది!" అని.

పాప — మహాప్రసాదము. కించుకీ! ఈమాటలను మాబావకుఁ జెప్పుము. 'బావా!'

గీ. ఘనరణంబున విజయంబు ♦ గల్గునేని
యండ విష్ణుంచుభాగ్యంబు ♦ లుండుమనకు
ఇతరమైన సర్వనాశనం ♦ బెసఁగునేని
మనకు నగుచూపు దివమున ♦ మాన్యవర్య!॥" 24

కంచు—ఏమిదేవా! అట్లాడెదరు?

పాపా—ఓరీ! అశ్లీలమునకా జంకెదవు? అంబులకేమియు భయపడవలసినదిలేదు. చూడు,

స్రగ్ధర.

ఖండింపన్ భూరిరౌద్రో ♦ గ్రరుచికరులు సం ♦ గ్రామపుం ధాత్రిం గూలన్
మొండెంబుల్ భూమిదొర్లన్ ముదము నిరయాగాము గృధ్రల్ భుజింపన్
మొండెంబౌ జోదుల్ పిశాచుల్ ♦ మెలగి సతతముగా ♦ ఘోరనాదంబు గర్వన్
చండంబౌ యుద్ధధాత్రిన్ ♦ చంబలబలమునన్ ♦ శౌర్యమొప్పం ద్రుంచి వెల్మల్!

(అందఱును నిష్క్రమింతురు.)

ప్రథమాంకము,

సంపూర్ణం.



ప్రచండ బొబ్బిలి నాటకము.

ద్వితీయాంకము.

(సంగ్రామస్థలిని విజయరామరాజు సూతుఁడు ప్ర॥)

సూతు—(తనలో) విధినిదాఁట శక్యముగాదుగదా! ఆహా! వీరసైనిక నికాయంబులెల్ల రణస్థలంబునంగూల దిక్కుమాలిన విపక్షసైనిక మధ్యస్థుండగు నసహాయశూరాగ్రేసరుని చేగూడ మాప్రభువరేణ్యుండగు విజయరామరాజేంద్రుఁ డవస్థనొందియున్నాఁడు. దారుణంబగు ప్రవిదారణంబునఁ దరుణికుఁ దేరిచూడ నశక్తుండగు నెంచిన మా రాజేంద్రుఁడు దినావసానంబున నష్టతేజుండగు భాస్కరునికైవడి తేజోవిహీనుండై పాలిపోవుచు నిందుఁ బడియున్నవాఁడు. అయ్యో! కాలకోడిపందెంబులవాఁడ గెలిచిన యాతిక్రియపద్మనాయకోభయ హృదయస్థిత వైరానలంబు విజయరామదత్త హైదరుజంగులబ్ధ ధనేంధనంబులవలన రగుల్కొని ధర్మరాయ రాయబారానిలంబు వలన మండి ఈ బొబ్బిలిదుర్గంబున సైనిక ఘోరారణ్యమును గాల్చుచున్నది. ఇంకేమి విపరీతములు పుట్టునోకదా!

(నేపథ్యమునఁ గలకలము)

అదిగో! ఎచ్చటనో యొక భయంకరారావంబు వినంబడుచున్నది. అదేమైయుండునోకదా!

(మరలఁ దెరలో)

ఓసైనికులారా! ఏమియాకోలాహలము! మీరేల పరువెత్తి పోయెదరు?

శా. రక్షోనాథుఁడగాఁడు ఘోరమును ఘోరప్రాణిసంగాఢ్య భూ
రిక్షోభన్విలపించుచుర్వి భయముచే నెగ్గంగ నేహేతువో
మత్క్షాత్రాన్వయనారసింహధరణీశుం ద్రుంచిమాత్తైక్యుఁ; నా
దీక్షల్ దీర్చిన వేంగళాఖ్యుఁడను భీతింజెందమీ కేటికిన్॥

సూతు—(విని) ఇది విజయరామ సోదరుండగు పూసపాటి నృసింహ రాయనిం జంపిన దురాత్ముండగు వేంగళరాయని వీరాలాపము. ఆదురాసంధునివలన నింకేమికీడు మూడనున్నదో కదా! మహారాజేం ద్రుండింకను మూర్ఛాగతుండై యున్నవాఁడు. వాఁడీయెడకేవచ్చి నట్లయిన విజయరాముని కింగ్గు నొడలఁ బ్రాణంబులుదక్కవు.

విజ—(విని లేచి) ఏమేమీ! విజయరాము నొడలఁ బ్రాణములుదక్కవా? ఓరీ క్రూరాత్మా!

ఉ. వీరిఁడిసంచుఁ గాంచితివె? విశ్వహితంబగు గోత్రబుద్ధిచేఁ
జోర నరాతి సైనికుల పొంగణఁగించెను వారు వీఁడు, యీ
తీరున వైరికోడి రణ దశముపిడఁగ జేసనన్ను గ్
గాజులు ప్రేలనెంచితివి ఖడ్గసేయక, సూతగాలిశా॥ 2

సూతు—(భయముతో) మహారాజా! దేవగిరణప్రదేశ బునమూర్ఛాగతులగుటచే కీడునుశంకించి యిట్టి రణమునుండి తొలంగించిన నా తప్పుఁగావవలయు. అదియునుంగాక సహజభీరుండ నగు నేను వేంగళరాయని దారుణార్భాటంబుల నాలించి వెంబడియుండ గాను శంకించితిని.

విజ—అట్లయిన నిక్షణమే రణోన్ముఖుండనగు నన్ను పోనిమ్ము. ఏదీ నాకత్తి, కత్తి (తెరవంకఁజూచి)

చ. భయపడకో కుమారక! నృపానుజుఁడైన విరోధిభూపతిన్
భయదతరాస్మదీయ సితబాణపరంపరఁ గూల్చువాఁడ; ని
కయినమహావిపత్తునిట నంతముఁజేసెద, సేన లెల్ల ని
ర్భయముగ నింక జేతు లెదపైని నిద్దురవోవగానగున్॥ 3

(సూతునిఁజూచి) ఓరీ! ఖడ్గము! ఖడ్గము!

సూతు—(అడ్డమువచ్చి) దేవా! ఇంచుక శాంతింపుఁడు. మీయనుజుఁడు (అర్ధోక్తి)

విజ—ఏమీ! నాకిప్పట్టున నింకను శాంతము జెప్పుచుంటివా?

గీ. శత్రుహస్తంబులంబడి ♦ చావనున్న
యనుజునకుఁదోడుగాఁబోవ ♦ నట్టినన్ను
వారణంబొనరించెద ♦ వా దురాత్మ!
వైరిజనులపై నభిమాన ♦ వశముచేత॥ 4

సూతు—దేవా! ఆదురాత్ముఁడీవలకే కృతప్రతిజ్ఞుఁడై యుండునుగావున నట్లంటిని.

విజ—ఏమీ! నాయనుజుఁడు నిహతుఁడే యయ్యెనా? హా! సోదరా! సోదరా!! (మూర్ఛిల్లును)

సూతు—దేవా! లెమ్ము. లెమ్ము. (సేదదీర్చును)

విజ—(లేచి) హా! మదర్థపరిత్యక్తజీవితా! హా! శౌర్యరాశీ! కూలిపోయితివా?

గీ. నిన్ను నాకుఁ భుజమంచు ♦ నెన్నుకొనిన
నాదుకోర్కెలనెల్ల శూ ♦ న్యములొనర్చి
పోయితే! యాయువెల్ల సం ♦ పూర్ణమయ్యె
నా! యకట! యింతలోననె? ♦ నాయనుంగ॥ 5

సూతు—దేవా! విచారింపకుఁడు. శూరులగు మీబోటివారింత కెడుపుఁబగిలి దుఃఖింపఁజనదు.

(అప్పుడు సీతారాముఁడను కంచుకి ప్ర॥)

సీతా—(నలువంకలంజూచి) అయ్యో! శరక్షతసకలాంగుండును, ఆరక్తసర్వావయవారుణోజ్జ్వలగభీరకాంత్యుజ్జ్వలుండును, అనివార్యశిలీముఖసంబాధితశ్రమాపరవశుండును, ఉత్సర్జితరణావనీతలుండును నగు విజయరామనరేంద్రమని మీరెచ్చటనైనఁ జూచియున్నారా? ఏమిది?

ఎవ్వఁడును నా ప్రశ్న కుత్తరమిచ్చుటలేదు. కానీ, ఈవంక కేగి కనుఁగొనియెదఁగాక. ఓ సేనానాయకులారా! విజయనగర సేనా సమూహములారా! అనంతమగు నీసేనాసముద్రమధ్యమున, మాతరణిసహాయమాత్రుండగు విజయరామరాజును మీరెచ్చటనయి నం జూచియున్నారా! వీరును మాటాడుటలేదు. ఈవంక, నెవ్వఁడో యొక్క ప్రాణావసానుండగు వీరనరునికడఁ గూర్చుండి యేడ్చుచున్నారు. వీరి కావృత్తాంతము తెలియదు. ఇప్పుడు నే నెవ్వరి నడుగుదును. ఓ భగవానుఁడా! సకలకళింగావనీనాథకిరీటసంస్థాపిత మణిగణకాంతిమండిత పాదపద్మునిను, సకలాంధ్రదేశవిఖ్యాతభుజ పరాక్రమ సంయుతాధికుండును, సప్తాంబోధి మేఖలావృత మహీ మండల విశ్రాంత యశోవిశారదుండును, సకలరేచర్లవంశభూపాలక ప్రత్యక్షప్రబలశాత్రవుండును, నగు మావిజయరామరాజును నైతమిప్పుడు నాచే నన్వేషింపఁజేయు నీలీలల నేమనఁగలను? (ఆలోచించి) విచారింప నేటికి? ఇదియంతయు నీవిజయరాముని స్వయంకృతాపరాధమేకదా!—చిత్రకూట పర్వతప్రాంతజల విషయిక నిష్కారణ వివాదంబును, కుక్కుటమాయాక్షేలనసంజనిత రోషానలజాజ్వల్యమాన జ్వాలాప్రభావితేషంబును, విజయరామప్రేరేపిత మాయాకౌత్యహేతుక ప్రత్యుత్తరఫలితంబును, నిట్టి వికృతికిం గారణభూతములైనవి. (దూరంబునంజూచి) అదిగో! ఆవంక మందేహాసురక్షతజాలంకృతో జ్జ్వలతనుండగు సాయంకాలారుణబింబంబు ననుకరించుతనుద్యుతులతో నొకభూరమణుండు సారథిద్వితీయుండై చూపుమేరదూరంబునఁ బాలికలనిం గూర్చుండి యున్నాఁడు. అతఁడొకవేళ మారాజేంద్రుండే యై యుండనోపును. (సమీపమునకేగి చూచి) జయము జయము మహారాజా!

విజ—సీతారామా!

మ. రణభూమిం రిపుసైన్యదాహనసమారంభాధ్యుఁడానందభూ
జననాథుండు విపక్షసైన్యవితతిం బీకాడుచున్నాఁడే? త

త్రినయనుం డుజ్జ్వలబాహువిక్రమ లసద్గర్వోన్నతాకారుఁడై యపక్షముఁడౌ, వేంకటరాజు శత్రులకు సద్దర్పంబుఁ జూపించె చే॥

సీతా—మహారాజా! అవధరింపుఁడు. దేవరతమ్ముండగు నరసింహరాయనింజంపి వేంగళరావట్లు విజృంభించుటయు వెల్మసేనాసాగరం బొక్కమాఱుగ ప్రళయసమయభీషణ గర్భనిర్భేదక మహానిర్ఘోష సమారంభమగు సాగరంబు తెరంగున నుప్పొంగి ఘూర్ణిల్లుటయుం దిలకించి షోడశవర్షప్రాయుండగు నానందరాజనందనుండు వేంకటరాజు సింహకిశోరంబుచాడ్పున లంఘించుచు సైనికారణ్యంబును భేదించుకొనివచ్చి మహాసాధుండగు వేంగళరాపుపై ఁదాకొనియెను.

విజ—(ఆశ్చర్యముతో) ఏమీ కుమారుఁడే తలపడినాఁడా? తరువాత

సీతా—తరువాతనో స్వామీ! వేంకటరాజు వేంగళరాయనికభిముఖుండై నిలిచి తీక్ష్ణకిరణసముజ్జ్వల ప్రభాభాసమానంబులగు శిలీముఖంబులను వేలకొలందిగ నాతనిపై విడిచెను. వేంగళరాయుండును చిఱుతవాఁడనిమైన నెంకింపక నిరంతరంబగు బాణవర్షంబునుం గురిపించెను.

విజ—తరువాత తరువాత?

సీతా—పిమ్మట నో మహారాజా! అప్పుడు భూగగనమధ్యవ్యాప్తానంతమగు ధరాపరాగంబుచేతను, నిరంతరనైనికశరీర సంజనితక్షతజధారాపాతంబుచేతను, చెవ్వులు గింగురుమను ధనుష్టంకార ప్రభానిర్ఘోషంబులచేతను. గుండెలు బ్రద్దలుసేయు రణభేరీనిస్వనంబుల చేతను, నేలయీనినట్లు నిండినయశ్వంబుల హింసానినదంబులచేతను కాలువలై పారు నెత్తురు శోణాదిసహస్రంబులచేతను రణభూతలం బప్పట్టునఁ బ్రళయసమయ సర్వంసహాతలానుకారియై యెల్లరకును విభ్రాంతినిఁ గలిగించెను.

విజ—తరువాత?

సీతా—అనంతరమో దేవా! దేవర యనుజుండగు నానందరాజు తనతో

యుద్ధంబొనరించుచుండిన బొబ్బిలిపురీశ్వరుండగు రంగారాయనిం దిలకించి, "యోభూపాలకా! నీతమ్మునియొక్కయు, నాకుమారుని యొక్కయు రణకౌశలంబులనువీక్షింప మనసగుచున్నది. కావున నొక్కక్షణము మన రణంబుమాని వీక్షింతా" మనిపల్క వల్లెయని యిరువురు దిగ్భ్రాంతులై వీక్షింపసాగిరి. సర్వవాహినిసమూహంబు లునున ప్పట్టున దమతమయుద్ధంబులుమాని యాయుధంబులం బొదు లనుంచి య చేతనవిగ్రహంబులభాతి ననిమిషులై వీక్షింపఁజొచ్చిరి.

విజ—పిమ్మట నేమిజఱిగినది?

సీతా—పిమ్మటనో జేజా! మహాబలసంపన్నులగు నయ్యిరువురువీరులును నగంబు నగంబును, పన్నగంబు పన్నగంబును, గజంబు గజంబును, వార్ధి వార్ధియుఁ దాఁకపడిపోరున ట్లఖండంబగు శరయుద్ధం బాచరించియు నిరువురిదేహంబుల నొక్క గాయమైనియుఁగాకుంట విసివి ఖడ్గయుద్ధంబునకుఁ గడంగిరి. ఆఖడ్గయుద్ధంబున వేంగళ రాయని కాయంబున ననేకస్థలంబుల గాయంబులంజేసి వేంకటరా జచలుఁడై నిలిచినంత మన సైన్యంబులు 'భళి కుమారా' యను ప్రోత్సాహకరవాక్యంబులు బలుకఁజొచ్చినవి. తద్రణకౌశలంబుఁ గాంచిన దేవరతమ్ముండగు నానందరాజునకుంగల్గిన పైతృకమగు నానందము పట్టపగ్గంబులు లేనిదయ్యె.

విజ—భళి! కుమారా!—సీతారామా! తరువాత?

సీతా—తరువాత నయ్యిరువురువీరులును పరాక్రమసింధులై గదా యుద్ధంబునకియ్యకొని, భీమసుయోధనుల చందంబున మహాయుద్ధంబు గావించిరి. అప్పుడు వేంకటరా జతిక్రాంత స్వబాహుబలదర్పం బాటఁ దిలకించి వేంగళరాయ పౌరుషముం దెచ్చుకొని భ్రమరపక్షివి నీలోజ్జ్వలంబగు కోరమీసముందువ్వి హుంకరించి యొక్కమాఱుగఁ గుమారునిపైఁబడియెను.

విజ—(ఆత్రముతో) తరువాత?

సీతా—తరువాత నోమహాప్రభూ! హైదరుజంగు రహస్యంబుగ



నానందరాజు పిలిచి "కుమారున కాపద రాబోవుచున్నది. నల్లమందును నేలంబఱచి వేంగళరాయనిం బరిమార్త"మని పలికెను. దానికి దేవరసోదరుండు సమ్మతింపక "ధర్మయుద్ధమాచరించి మరణించినను సమ్మతంబేకాని, యధర్మంబాచరించి స్వచ్ఛమగు నిట్టి కీర్తికిం గళంకమాపాదింప"నని పలికెను.

విజ—(విచారముతో) అయ్యో! తమ్ముఁడా! ఎంత వెఱ్ఱిపనిఁ జేసితివి? ఇప్పుడా ధర్మమును విచారింపవలసినది? సీతారామా! తరువాత?

సీతా—తరువాత దేవా! ఆరితేరిన వేంగళరాయని యార్భాటంబునకు నిలువఁజాలక కుమారుండు క్రమక్రమంబుగ బలహీనుండగుటదిలకించి యానందరాజు రోషంబున సైన్యంబులం బురస్కరించుకొని కుమారునకు సాయము సేయఁబోయెను. అప్పుడు శాత్రవులును నొక్కుమ్మడిగ వేంగళరాయని వంకనిలిచి పోరఁజొచ్చిరి. అప్పుడు బ్రహ్మాండకనుగు నొకద్వంద్వయుద్ధము జరిగెను.

విజ—(ఆత్రముతో) ఏమి ఫలితము చెప్పవేమి?

సీతా—ఆ సమయమున దుర్మార్గుఁడగు వేంగళరాయుఁడు కుమారుం జంపినాఁడు స్వామీ!

విజ—(శోకముతో) హా కుమారా! మదీయవంశార్ణవరాకాసుధాకరా! ఆనందరాజు సూర్ధగతప్రాణా! వేంకటరాయా! పోయితివా?

శా హా! హా! ముద్దుకుమారా! హా గుణనిధీ! ♦ హా వంశవిస్తారకా!
హాహా! సర్వదిగంతకీర్తిలసనా! ♦ హా! శత్రుగర్వాపహా!
హాహా! నిర్జితమన్మథాంగవదనా! ♦ హా! నా బహిఃప్రాణమా!
హాహా! వేంకటరాజ! నన్విడచి, దేవా! పోవఁగ నేలరా!॥

గీ. మోదకరము లాకర్ణాంత ♦ ములును నైన
కనులు, స్వచ్ఛమౌ వదనంపు ♦ కాంతి, యింక,
మఱచిపోయిన వచ్చునే ♦ మఱపుమాకు
పద్మములుఁ జంద్రుఁడున్నంత ♦ వఱకు కుఱ్ఱ?

సూత—మహారాజా! ఊరడిల్లు మూఁడిల్లుము.

విజ—(వినకయే) హా! అనందరాజా! నీవిషయమై నేనేమనుకొనను?

గీ॥ ఏను తమ్మునికుఱ్ఱకే ♦ యుత్తయేడ్వ
తమ్ముఁడే కుఱ్ఱకై యెట్లు ♦ తల్లడిలునొ?
పెద్దవారుండగా నిన్నుఁ ♦ బిన్నవాని
జంపితిని తండ్రి పాపినై ♦ సమరమందు॥

సీతా— దేవా? ఇంకకొంచెము చెప్పవలసియున్నది.

విజ—ఇంకను జెప్పవలసియున్నదా' అదియేమి?

సీత—మహారాజా! అప్పుడు భగ్నమనోరథుండగు దేవర పిన తండ్రికుమారుండగు నానందరాజు పుత్రశోకావేశంబున రణమున నిలువంజాలకినన్నుఁ బ్రత్యేకంబుగఁ బిలిచి మృతిని దినయొక్క గజంబున కానుకొని గాయంబునుండి కారుచుండిన శిలీముఖంబునుముంచి యీయుత్తరంబును వ్రాసి దేవరకిమ్మని నాకొసంగె.

(అనియిచ్చును)

విజ—(తీసిచదువుచున్నాఁడు)

"స్వస్తిశ్రీ మాసోదరులగు విజయరామ భూరమణులకు, యుద్ధరంగమునుండి తమ్ముఁ డానందరాజు వ్రాసికొను విజ్ఞాపనలు.

మ. దురమం దందఱశత్రువీరవరులన్ ♦ సుహృత్సమానంచేసిని
వరకున్నమృతిమో యంతం డగఘు మీ ♦ ప్రాణంబు నాపుత్రకుం
డరిగెన్ స్వర్గము; పుత్రమున్సకవధా ♦ త్యంతాఘుసంపాదకున్
పరునిం జంపఁగ లేకపోయితి, సమీపంబునన్ వీక్షించుచున్॥

గీ. కాన మత్పుత్రఘాతుకుం ♦ డైనపాపి
నిప్పుడే వధియించి మా ♦ దీయశోక
దావవహ్నిఁజల్లార్చుకొం ♦ దలఁచినాఁడ
శౌర్యసంయుత బాణవర్షంబుచేత॥

గీ. కాలవశమున నోటమి ♦ గల్గునేని
సురసమాశ్లేషసౌఖ్యంబుఁ ♦ జూరఁగొందుఁ
గాక నరిఁగూల్చుభాగ్యంబుఁ ♦ గంటినేని
మగుడ మిముఁ జేరువాఁడనో ♦ మానవేంద్ర॥

ఇట్లు విన్నవించు భవత్సోదరుఁడు
ఆనందరాజు."

సరియే సిపీవర్తమానంబునుం గొనిపోయి నాయనుంగుతమ్ముఁడగు నానందరాజునకు విన్నవింపుము.

సీతా—దేవా! ఎట్లు?

విజ—ఇదిగో ఇట్లు.

చ. పురమున నిల్గుబాధులకు ♦ దోసెడునువ్వులు నెళ్ళువిడి, ము
మ్మరులగు రంగయాజ్యలనుఁ ♦ జాపఁగ జానఁదెగించి బాంధవం
బరయుచు నిప్పు ను నున ♦ నారఁగ మొండొరు గాగలించి ము
స్తరరణభూమిఁ జొత్తుము వి♦షాదమొ సౌఖ్యమొ పైనతమ్ముఁడా॥

క. తనయుఁడు గాడ చుకొ మ్మో
పినకీతిని ధైర్యముగాని ♦ వేకటరాజా
అనుమఁ నిన్నసు ... ఁ గల్గి
మనలేడీ మనము రాళ్ళ ♦ మాడ్కి నరిత్రీ॥

సీతా—చిత్తము. (నిష్క్రమించును)

విజ—ఓరీ! సూతుఁడా! నామనోరథమిట్లు భగ్నమైనదేమి? ఆహా! శౌర్యరాశియగు నాయనుజుని మరణంబు నాకెట్టియ ధైర్యముం గల్పించినది! కానిమ్ము. నీవు నాకొక కార్యమొనరింపుము.

సూతుఁ—అవహితుఁడనై యున్నాను.

విజ—మొన్నటిదినంబున, వేంగళరాయఁడు పాపారాయనికివ్రాసిన లేఖను, సేవకులు రొట్టెలలోఁదీసికొనిపోవుచుండ నది మనవారిచేఁ జిక్కెను. కావున పాపారాయనివృత్తాంతము బొబ్బిలికిని, బొబ్బిలి వృత్తాంతము పాపారాయనికినిఁ దెలియునట్లులేదు. కావున నీవి ప్పుడు రంగారాయనికడకేగి నీచాతుర్యమువలన, రాజాములోని పాపారాయఁడు శత్రులచే వధింపబడెనని నుడువవలయును.

సూతు—చిత్తము. (నిష్క్రమించును.)

విజ—(తనలో)

గీ. అరివిజయము శౌర్యమునసా ♦ ధ్యపడదేని
నరుసుదానన్ని మార్గంబు ♦ లరయవలయు
ధీరుఁడై శత్రువులఁగెలుచు ♦ నెఱుఁగఁగల్గు
ఘనునకు నధర్మమవరోధ ♦ కంబుగాదు॥

(నిష్క్రమించును)

ద్వితీయాంకము.

సంపూర్ణము.



ప్రచండ బొబ్బిలి నాటకము.

తృతీయాంకము.

(బొబ్బిలిలోని యంతఃపురమున మల్లమదేవి, రంగారాయుడు ప్ర॥)

రంగా—ప్రాణేశ్వరీ! చూడుము.

ఉ. సంగరరంగమం దరుల ♦ సాహస ధైర్య విజృంభితాత్ములై
భంగముఁజేయ వెన్నరి ♦ పాఱుచు రాలుటఁజూడ ధర్మముల్
సాగతశౌర్యము లుడుకుఁ ♦ ... నట్టివటంచుఁ దోఁచె; న
తుంగతరంబు దైవవిధి; ♦ యెయ్యెడ ... మఱదిగాను సూ॥ 1

మల్ల—ప్రాణేశ్వరా! అంతమాత్రమునకే నిరాశవహించుట శూర జనోచితకృత్యముగాదు. జయాపజయంబు లిరువాగులవారికిని, రాఁదగినవే! రణమున నొదరి దగోసమాతులు కాకుండ విజయము చేకూరునా?

రంగా—అందులకుగాదు. చూడుము,

గీ॥ తొల్లి కళకళలాడుచుఁ ♦ గాములయుద్ధ
మిలజనింపఁగనే కళా♦హీనమయ్యె
నీపురము; దీనికింతలో ♦ నెట్టులుఁదగ్గె
వీర్యమును ధార్ధశ్యంపు ♦ వివిధరుచులు॥ 2

మ—మన మనోవైకల్యమువలన నిట్లనుకొందుమేకాని, యీనగరమునకుఁ దొంటివిభవముతగ్గినను, స్వరూపభేద మేమికల్గినది?

(తెరలో)

ఓయీ! రంగారాయభూపాలకుం డెక్కడ? కాకర్ల వేంకటరాజు యుద్ధమునుండి వచ్చెనను. —ఏమి? ఈవిశ్రాంతభవనమున విడిసియున్నా రనుచున్నారా? సరియే!

రంగా—ఎవరది?

(ప్ర॥ కాకర్ల వేంకటరాజు.)

వేంక—దేవా! జయము. జయము.

రంగా—నీరాక మాకు శుభమునే సూచించుచున్నది. ఏమివార్తలు?

వేంక—దేవా! యుద్ధరంగమునుండి వచ్చియున్నాఁడను.

రంగా—సరే! అట్లయిన, సోదరుని రణకౌశలముం జూడ వేడుకపడుచున్న నామనోరథ మిప్పుడు పరిపూర్ణము కావచ్చును.

వేంక—అవధరింపుఁడు. సోదరుండగు వెంగళరాయఁడు పూసపాటి నరసింహ వేంకటరాజులం జెండాడుకొనినతరువాత, తనవారలకు బాసటయై విజయరాముఁడుకూడ రణరంగంబున నిలిచెను. తన కిరుపార్శ్వములనుండియు వచ్చుచున్న ఖడ్గప్రహారముల నతిచతురతతోఁ దప్పించుకొనుచు వెంగళరాయఁడు విజయరామునుజూచి "ఓరీక్రూరాత్మ! వెల్మబిడ్డలతోడి పోరాటము హైదరునకు నర్పైథనలం జేయుటగాదు. నిన్నిపుడే రణస్థలంబునకు బలియొసంగి భూతప్రేతంబులను, నీకవోష్ణరుధిరధారలచే సంతృప్తములం జేసి, బొబ్బిలిగడ్డకు భూతబలినిచ్చెద" నని రోషోత్సాహంబుల నెమ్మొగంబున దీపింప ఖడ్గంబును ఝళిపించుచు సింహకిశోరంబుచాడ్పున నావిజయరామరాజుపైఁ దలపడియెను.

రంగా—భళి! కుమారా! నీజన్మమునకుఁ దగిన పలుకుల నాడితివి.

మ—మహారాజా! నాయవమానదుఃఖ మీమాటలు సగముతీర్చినది.

రంగా—తరువాత?

వేంక—తరువాత స్వామీ! వేంగళరాయని విజృంభణమునకు నిలువలేక నాతుఱ్ఱిమిపాంసనుండు రణమునుండి యప్పటికిఁ బలాయితుండయ్యె. విజయరాముఁడు పాఱుటందిలకించి, వేంగళరావు సపరిహాసముగ నవ్వుచు—"పిఱికిపందయగు మీయన్న పాఱిపోయినను, నివయుఁ మీవిజయనగరము నుద్ధరింతువుగాని రమ్ము రమ్ము" నుచు నానందరాయనిపై ఁకొనియెను. ఆనందరాజును, వేంగళరావు నన్యోన్యభుజబలంబులు వెల్లడించుకొనుచు రెండుగంటలఖండయుద్ధం బాచరించినతదనంతర మానందరాజు విగతజన్యుఁడై రణక్షేత్రంబునం బడియెను. ఇట్టువడిన యానందరాజుంజూచిన శత్రుసైన్యంబులు హాహాకారములును మనసైన్యంబులు కోలాహలంబులు నొనర్పఁజొచ్చినవి. ఇట్లున్న రణరంగమునుండి దేవరకు వృత్తాంతమును విన్నవింప వచ్చితిని స్వామి!

రంగా— సరియె! నీనుగూడ సేకుణమే వచ్చుచుంటివి. నవేగిసర్వసైనికులకు నిట్లని చెప్పుము.

వెంక— దేవా! ఎట్లు?

రంగా—సీ॥ పదును రుచులమించు ♦ బారుటీకులెల్లఁ డఁ,
ద్వారపడికట్టాయి ♦ తంబుగ రండు!
బంగారు తళతళ్కాంతిప్ర ♦ భామిశ్రితమ్మైన
కరవాలములఁ దాఁ ♦ గదలిరండు!
పురలగ్గలకుఁ బ్రాకి ♦ పొలియించురిపులకై
శైలంబుఁగాచి సిద్ధముగఁ దెండు!
అతులశతఘ్నిసు ♦ మహాఘోరములనాప
నగ్నిగోళములఁ జే ♦ నందికొనుఁడు!

సమదరిపువీరగణముల ♦ సదమదింప
నమ్ములనుఁజాపములఁగొని ♦ యరుగుదెంచు!
అభయుపంచాశ్యశాబ సన్నిభులరగుచుఁ
జెలఁగిరిపువారణంబులఁ ♦ జేరఁబొండు!

వేంక—చిత్తము-(నిష్క్ర)).

(తెరలో కలకలము).

మల్ల—నాథా! ఈదినంబున భయంకరంబుగ రణఘోషం బనుకుణ మునగుచున్న దెందువలన?

రంగా—ప్రాణేశ్వరి! సందియమేల?

మ॥ ప్రళయప్రస్ఫుట సర్వనాశకరదు ♦ ష్ప్రకృష్ణ ఘోరాంబరా
కులఘనోన్నతభీమనాదమహా ♦ ఘూర్ణోత్కటధ్వానమై,
ఖలరాజన్య మనోదరాశయమహా ♦ గంభీరసన్నాదమై,
తలిరుంబోడిరో! మత్పరాజయసము ♦ ద్యద్ఘోషమై యించెడిన్॥ 4

మల్ల—హరిహరీ! అశ్లీలము ప్రతిహతంబగుగాక!

రంగా—సాధ్వి! నేనిప్పుడేమన్నాడను?

మల్ల—నాథా! రిపుపరాజయము నుద్దేశించి మత్పరాజయమని పొరపాటున దేవరయాడిన పలుకులలోన స్వబలవినాశము సూచింపఁబడుచున్నది.

రంగా—ఓ భీరురాలా! ఇంతమాత్రమున కేభయమేల?

గీ॥ అధికవాత్సల్యమునవిడి ♦ నట్టి, దర
నంబులకె రాజ్యమందునె ♦ వరుఁసుధాత్రి;
క్రుద్ధుఁడై పలుమార్వాగి ♦ కొనినతీట్లు
నాశముంగూర్చునే! విధి ♦ నడతఁగాక! 5

(విజయరామభటుఁడు ప్ర॥)

భటు—(తనలో) ఎట్లయినను మాయోపాయముచే, రంగారాయని, మనోవికలంబొనర్చి యాతనికిహానిఁగూర్పుమని మాప్రభుఁడగు విజయరామరాయనిచే ననుజ్ఞాతుఁడనై వచ్చిన నేనిప్పుడు నాకపట వేషముం జక్కఁగా సమర్థించుకొనవలయును. రాజాము నందలి పాపారాయఁడు బొబ్బిలికోటకు గుండెకాయ. నేనిప్పుడాతని యున్నతి

మరణవృత్తాంతము వీరికిఁదెల్పి నాకార్యముం దీర్చుకొనియెదఁగాక!

(ప్ర॥) మహారాజా! రక్షింపుము-రక్షింపుము!

రంగా—ఓయీ! ఎవ్వఁడవునీవు? అరాతివిలుంఠనక్రియా సమర్థ బాహుబలసమన్వితుండగు రంగారాయఁడు నీకభయమిచ్చియున్నాఁడు. లేలెమ్ము.

సీతా—(ఆయాసముతో) దేవా! ఏమిచెప్పుదును?

రంగా—ఓరీ! ఏమియప్రియము సంభవించినదో చెప్పవేమి?

మ—నాథా! క్షతహృదయుఁడగు నాతని యులమట తీఱిన వెనుక నేప్రశ్నింపుఁడు.

సీతా—మహాప్రభూ! సర్వనాశనమైనది. ఇంకెక్కడిబొబ్బిలి? ఇంకెక్కడివిజయము?

రంగా, మల్ల—ఏమి? యేమి?

సీతా—దేవర భావమఱఁదియగు పాపారాయఁడు స్వర్గస్థుఁ డయ్యెను.

రంగా, మల్ల—హా (అని మూర్ఛిల్లుదురు)

సీతా—(తనలో) ఆహా! ఇప్పుడుగదా నాకార్యంబు ఫలోన్ముఖమయినది. అస్మత్కృత మాయాసముద్రమగ్నులై వీరునశింతురుగాక.

రంగా—(లేచి) హా! పాపారాయభూపాలకా! హా! మదర్ధశరీరా! హా! బొబ్బిలినగర పరిరక్షణ బాహుశాలీ! హా! హా! పోయితివా! (శోకించును)

మల్ల—హా! సోదరా! భగినీవత్సలా! హా! అస్మదవమాన దుఃఖవిలుంఠనకృతప్రతిజ్ఞ! హా! తాండ్ర పాపారాయా! హా! హా!

సీతా—దేవా! దేవి! ప్రశాంతిం జెందవలయును. ప్రశాంతిం జెందవలయును.

రంగా—అయ్యో! నాభావమెట్లు స్వర్గస్థుఁడయ్యెనో విన్నవింపుము.

సీతా—హేవా! ఏమిచెప్పుదును? పర్రాక్రమనిధియగు నాపితరుఁడుగారా జాముపై దండెత్తివచ్చిన విజయరామ సేనాసమూహములతోఁ పోరుచు శరక్షతశరీరుఁడై స్వర్గమలంకరించె.

రంగా, మల్ల—హా! పాపరాయాగ్రజా! (మరల మూర్ఛిల్లుదురు)

సీతా—(తనలో) నేత్రోత్సవముగ మూర్ఛాగతులగుచున్నారు. ఇచ్చట నేనింకనుండ నేల? (నిష్క్రమించును.)

రంగా—(లేచి) ఓరీ! సేవకా! (చూచి) నిఁడెచ్చటికిఁబోయెను? నేను మూర్ఛితుండనై తన్ను రక్షింపఁజాలమి ప్రాణభీతార్తుండై యెందేనఁ దిరిగియుండవచ్చును. అయ్యో పాపారాయఁడుగూడఁ గూలిన నింకేటివిజయము? ఇంకేటి జీవనము హా పాపారాయా! హా పాపారాయా!

మల్ల—(లేచి) ప్రాణేశ్వరా! ఏమైనది?

రంగా—అయ్యో! ఇంకేమిగావలయును?

ఉ. ఎవ్వఁడు శాత్రవాళివధి ♦ యింపుగ నుర్విఁ బిలూరుచుండెనో
యెవ్వనిపైన బొబ్బిలి మహీశ్వరుఁ డాశలు నిల్పియుంచెనో
యెవ్వని పేరువిన్న నరు ♦ లెల్లుదురో హృదయంబు వ్రచ్చి తా
నవ్విభుఁడేగె స్వర్గపుర ♦ యాత్రను సర్వఁగ నేకతంబుగన్ ॥

మల్ల—హా! తాండ్రపాపయ్యా! విజయరాముఁడంపిన గుప్తరాయబారంబున కలుకరెట్టింప క్రోధావేశంబున నాయెదుట నీవా వానినాలుకఁ గోసి నాకుఁజూపెదనని ప్రతిజ్ఞఁ జేసియుంటివి. అట్టి నీవిపుడేల మిథ్యాప్రతిజ్ఞుఁడవయితివి? నాయవమానంబుఁ దీర్పఁ బ్రతిజ్ఞసల్పిన నీవే స్వర్గస్థుండవయినప్పుడు మహావమానమునందియు లజ్జాశూన్యనై నేనేల జీవితములను ధరింపవలయును? నేనును నిన్ననుసరింపవలసిన దాననే.

రంగా—హా! పాపారాయా!

చ. పదుగురితోడ నిన్ను మన ♦ పట్టణమందున నుండనీక నే
నదయుఁడనౌచు నిన్నుఁ జటు ♦ కంపితి జంపితిఁ జేదుచుంటిఁ నో

విదితపరాక్రమైకరణ ♦ వీరవరేంద్రమ! పాపరాయ; నీ
వదిఁగినుకన్వహింపకుమి! ♦ ప్రాణములం బెడబాసి వచ్చెదన్॥
ప్రాణేశ్వరీ? ఇదివినుము.

గీ॥ అల్లరాజాము కోటకు ♦ నంపునపుడు
చింతలేకుండ నాజ్ఞయిచ్చితినిగాని,
స్వర్గమునకేగు భావమిట్లు ♦ జనఁగలేక
నుండవలసెను నేఁగృతఘ్నుండనగుచు॥ 8

అదియునుంగాక,

గీ॥ మట్టియరులు రాజాముకో ♦ ముట్టడింపఁ
దనకుసాయమొనర్పంగ ♦ మనమునత్తు
మంచునాకనుఁబొంది, రా ♦ వంపువలనఁ
జిత్తమున నెంతఁగా క్షోభఁ ♦ జెందెనొక్కొ॥ 9

మల్ల—హా! పాపారాయా! సింహవిక్రముఁడవగు నీవాయల్పసైనిక నికాయంబువలన నే రణరంగమునఁగూలితివా? నీశౌర్యమంతయు నేమయ్యెను? అందఱకన్న ముందుగ నీవేస్వర్గమార్గముం జూచు కొంటివా? నాయనా! హా భగినీవత్సలా! పాపారాయా! పలుకవేమి? నిమేనయల్లుండగు చినరంగరాయనింజూచిన నీకెంతో ముద్దుగదా! అట్టివానిని వదలిపోయితివేమి? నీ భావలు నీకొఱ కెదురుచూచుచున్నారు. రాజామునుండివచ్చి శత్రువులంద్రుంచితి నను చల్లనివార్త నచింపవేమి? హా! సోదరా! సోదరా (మూర్ఛిల్లును.)

రంగా—దేవీ! లెమ్ము లెమ్ము. విచారించిననేమిలాభమున్నది?

—(చినరంగారావుతో రాముడు ప్ర॥)—

రాము—(తనలో) ఎవ్వఁడో, సేవకుఁడొకఁడు రాజామునుండివచ్చిపాపారావు మరణించెనని చెప్పియుండెనని వింటిని. ఆహా! వెడిదంబగు నీవార్తనాలకించి యీరాజదంపతులెట్లు శోకించుచున్నారు. (సమీపించి) దేవా! దేవీ! ఊరడిల్లుఁడు. ఊరడిల్లుఁడు.

రంగా—రామా ! ఏమనియూరడిల్లుదునురా ?

సీ॥ పా మతి నాత్మసుతుఁడో వె ం బుని
భీమబలు బాపరాప్ర రాజాముకంపి
చేతులారఁగఁజంపిన ♦ చెనటినిగద
యింకనూరటగల్గుట ♦ యెట్లునాకు ? 10

చిన—ఇదేమి ? మామయ్యగారు మరణించినారా ! నాయనా ! ఏల దుఃఖించెదవు ? మామఁజంపిన యాద్రోహి యెవ్వఁడో యెఱిఁగింపుము. వానినిప్పుడే ఖండించివచ్చెదను.

మ॥ ధరణీవల్లభుఁడు దూరిఁగాగినను విచిత్రప్రజ్ఞాలైవారిన౯
కరుణాలేశములేని హైదరుని వీరక౯ రామ భూమీశునిం
గరవాలంబునఁద్రుంచి వచ్చెదను, శోకంబాద మీకేటికి౯
సురలంజేరిన మామగారిహృదయ ♦ క్షోభంబు వోఁగొట్టెద౯॥ 11

మల్ల—(పట్టుకొని) నాయనా! ఎవాతటినాఁడనైనప్పుడట్లే యొనరింపవచ్చును, కాని, యీరణరంగంబున కీబాల్యప్రాయంబునం బరువెత్తిమాకుపుత్రశోకముంగూర్పకుము.

రంగా—(కౌఁగలించుకొని) చిన్నతండ్రి! సంగారాబమును జూచుటకైన నదృష్టము లేనివారై బంధుజనులందఱుంగూలిరి. ఇఁక గొలఁదికాలములో నాశనముకానున్న యీబొబ్బిలినగరము—

రాము—హా! హా! విధీ! ఎట్టిమహారాజుచేత నెట్టిమాటల పలికించుచున్నావు?

రంగా—రామా! నీకింకను సందేహమేమయిన నున్నదా! చూడు!—(అర్థోక్తియందే)

(తెరలో)

గీ. ధర్మరాయఁడుఁగూలెయుద్ధంబునందు
నరసరాయఁడు స్వారాజ్యపురముఁజొచ్చె

నరిభయంబున రాజంతి ♦ పురినిడాగి
నింక నెవ్వఁ డురక్షింతు ♦ రీబలములు! 12

రంగా—(విని) ప్రాణేశ్వరీ! వింటివా! సైనికు లెట్లు చెప్పుకొనుచున్నారో! బొబ్బిలిసింహాసనపట్టభద్రునకు నాకీయపఖ్యాతి రాదగినదిగాదు. వేవేగ స్వర్గస్థులైన పాపారాయనికిఁ దిలోదకంబులను వదలి నన్ను శీఘ్రంబుగ రణంబున కరుగనిమ్ము.

మల్ల—హా! ప్రాణేశ్వరా! నన్ను వదలిపోవుచుంటిరా!

ద్విపద.

హా! రాజరాజేంద్ర ♦ హా! కీర్తిసాంద్ర!
మీరామునిటు సేంచి ♦ మీరేఁగఁగలరె?

రంగా—హా దేవి! యివిట్టు ♦ లాడఁగఁదగునె?
యాదాగుణాహవం ♦ బతాలోఁగునె?

మల్ల—ఈదీనసతికి మీ ♦ రేమి చెప్పెదరు?
నాథ! చిన్నికుమారు ♦ కునేమనెదరు?

చి-రం—హా! దాత్రి! హా తల్లి ♦ హా! యిట్టులేడ్వ
నేతప్పొనర్చితి ♦ నేమీకుఁ జెప్పుడీ

రంగా—చిన్నికుమార! నా ♦ చిన్నారికూన!
కన్నతండ్రీ! నకుఁ ♦ గానయ్యె నేను

మల్ల—హా తల్లి యనెదేల? ♦ హా ముద్దుకుఱ్ఱ!
నీ తల్లిఁ గానయ్య! ♦ నీకేమిగాను

రంగా—ఆలుబిడ్డలఁ బాపి ♦ యావనినిఁ బాసి,
పాలించు ప్రజఁ బాసి ♦ ప్రాణంబు వాసి
యేగనున్నట్టి నా ♦ కేల సిప్రేమ?
బాగయ్యె నేఁగద ♦ భండనంబునకు

చి-రం—నాయనా! యీరీతి ♦ న్యాయమె యేడ్వ
నాయందు కోపమే! ♦ నాతండ్రి నీకు?

రాము—చాలుచాలుననిట్టి ♦ చంటివారలను
మేలమ్యోనేడ్పింత ♦ మీకిదితగునె? 13

(చినరంగారావును దగ్గరకుఁదీసికొనును.)

రంగా—ప్రాణేశ్వరీ విచారించిన లాభములేదు. వేవేగ పాపారాయనికిఁ దిలోదకంబులు వదలనిమ్ము. రామా' నిర్మలోదకంబుల నిటుఁ దెమ్ము

రాము—దేవా! ఇదిగో నిలజలయుతంబగు భృంగారము.

రంగా—(కరపద ప్రక్షాళనమొనర్చి ప్రాచీనావీతియై)

గీ. మామ! నరసరాయ! ♦ ధీమంతధర్మజా
తాత! జనక! పెద♦తాత! మీకు
పూర్వరావువంశ ♦ భూపాలకులఁ ఁడఁ
వదలెదను గొనుఁడు ని♦వాపజలము॥

(జలంబులువదలి)

హా! పాపారాయా! నీకు పెళ్లువిడువవలసిన సమయ మాసన్నమయినది.

గీ. వత్స! పాపరాయ! ♦ వరనివాపజలంబు
వదలి ఋణంబుదీర్ప ♦ వలసెనయ్యొ
రణమునందు నీవు ♦ ప్రాణంబు నాకయి
గోలుపోయియుంటఁ ♦ గానుమువీని॥ 14

మఱియును

గీ. తన్త్ర! నీవులేని ♦ ధర శక్తిపైనుండంగ
నేనుసమ్మతింప ♦ నింకఁగాన
నేనువచ్చువఱకు ♦ మానక స్వర్గమా
ర్గంబునందుఁగూర్చుము ♦ కాచియుండు॥ 15

(వదలును)

దేవీ! నీవుకూడనీసోదరున కిన్ని నీళ్ళువదలుము.

మ—(జలంబులుపట్టుకొని) ప్రాణేశ్వరా! ఈజలంబు లెవ్వరికేమని వదలవలయును?

రంగా—ప్రాణేశ్వరీ!

ఆ. ఎవనిపసికునాకు ♦ నెల్లబాంధవ మండ
లంబునకును రాజ్య ♦ లక్ష్మికతుల
హితుఁడు రక్షకుం డ♦హీనసత్వుండగు
వానికొఱకువిడువ ♦ వలయువెలఁది! 16

మఱియును

గీ. అతికృతిప్రతినను దీర్ప ♦ కవనిఁగూలి
నట్టి సోదరునకు విషా ♦ దాగ్ని యారఁ
బడతి! దోసిటజలముల ♦ విడువవలయు;
వేశబాష్పములక్షుల ♦ వెడలుచుండ॥ 17

మల్ల- (విచారముతో) ఓభగినీవత్సలా! నాయవమానంబునకై ప్రాణంబులు వదలిన ... యీ ... మిథ్యాప్రతిజ్ఞుఁడవై మరణించిన భవదీయ విషాదాగ్ని సంహారణంబునకై యీతిలోదకంబులును సోదరి వదలుచున్నది. గ్రహింపుము. (వదలును)

రాము—ఎంతకష్టము ఎంతకష్టము.

రంగా—కుమారా! చినరంగరాయా!

సీ. సర్వసర్వంసహా ♦ సార్వభౌముఁడవౌచు
ప్రజలసంరక్షించి ♦ ప్రబలెదంచు
శిబి దధీచులఁబోలి ♦ శ్రీకరంబౌచిత్త
మునదానగుణముచే ♦ దనరెదంచు
శ్రీరామచంద్రుని ♦ చిత్తపంకజమట్లు
పితృమాతృభక్తిచే ♦ వెలిగెదంచు
ననఘమార్కండేయ ♦ ఘనప్రాణులనుమించి
చిరకాలజీవివై ♦ చెలఁగెదంచు

తుదకుమీతండ్రిదీవించు ♦ సదయమతిని
నెపుడుమీనిని శిరసావ ♦ హింపుమయ్య
రౌద్రబొబ్బిలి వంశాంకు ♦ రంబవైన
రంగరాయసుతా! చిన ♦ రంగరాయ! ॥ 18

గీ. ఎలమి నీపూర్వులెల్ల ము ♦ న్నేలినట్టి
హితమతిని బొబ్బిలి పురంబు ♦ లుమయ్య
తండ్రితాతలవిఖ్యాతిఁ ♦ దలఁపుమయ్య!
రంగరాయసుతా! చిన ♦ రంగరాయ! ॥ 19

(అందఱును విచారించుచున్నారు)

రంగా—రామా! ఏపుపోయి నాపలుకులుగ నాతమ్ముఁడగు వేంగళ రావునకుఁ జెప్పుము!

రాము—దేవా! ఏమని చెప్పవలయును?

రంగా—ఉ. ఈపసఁవిన్నవయ్యెఁగర ♦ మీవుగురుండవునాకుబుద్ధి యుం
గోపముఁగాల్చుకోయరుల ♦ కోటనిఁ జూర్చుకొమ్మిఁక నే
పేరుముప్రేమనాపయి ని ♦ వేంగళరాయఁడ! నాకునొక్కమా
ఱడిచి, యిన్నిసిప్పులవిపు ♦ మేనుగఁ బంపఁగ నాత్మశాంతికై ॥ 20

మఱియును.

గీ. రావుకులమందు, చినరంగ♦రావుగలఁడు,
విజయమబ్బెను, నృపుఁజేసి ♦ వెల్మజనుల
నేలఁగాఁజేయు భరమును♦దె కుమార!
గడచుచుంటిని నేను స్వ♦ర్గపురిఁజూడ॥ 21

అదియునుఁగాక,

గీ. తండ్రిగారికింక ♦ ధర నివాపజలంబు
లేనువిడువ సంభ♦వింపదింక
గాన నాకుమారు♦గా నిపు, విడవక
తండ్రిగారికొసఁగు ♦ తర్పణములు॥ 22

రాము—దేవరయాజ్ఞ- (నిష్క్ర-మి.)

మల్ల—నాథా! నాకేమిసెలవు? (కన్నీరునించును.)

రంగా— సాధ్వీ! ఉత్తమసతీతిలక మేమిచేయవలయునో యదినీవే యెఱుంగుదువు. నీకుఁజెప్పనేటికి? నాకిఁక రణగమనవిఘ్నముం గలిగింపక, శీఘ్రముగ శాత్రవమారణంబున కరుగనిమ్ము.

మల్ల—(వాత్సల్యముతోఁ గౌఁగలించుకొని.) హా! జీవితేశ్వరా!

శా. హా! హా! గోబ్బిలిసింహమా! విమలవిఖ్యాతస్తుతశ్లోక! మీ
దేహంబిట్టులఁ గౌఁగలింపనిదె కాదే యంత్యమోరాజ! యా
సాహంకారుల రాతిసైనికులు పూజ్యస్వాంతు గామిమ్ము, తా
రీహన్నుట్టుకమున్నె మీవదన మీక్షింపనిండో ధవా॥ 23

రంగా—(లేవఁదీసి,) ప్రాణేశ్వరి! నికిదేటిబెల్కు?

మ. చతురంభోధిపరీతమై వెలయు, విశ్వంబెల్లఁ బాలించిరే
తత్సైన్యాంచితశౌర్యసంపద ననిందారోధ్గ నింద్రాదులే
గతమయ్యెపులు విశ్వమందు బ్రకటింగాఁగల్గినే యెప్పుడుం
వతయింకేటికి మృత్యుచేన, మగువా! వేశింబ నన్నంపుమా॥ 24

(అందరలోకలకలము.)

మల్ల— హృదయేశ్వరా! మరణమునకు భీతిల్లుటలేదు. మఱల మీ ముఖారవింద దర్శనమగునో కాదో యనిచింతిల్లెదను.

చి-రం—నాయనా! యుద్ధమునకు, నన్నుఁదీసికొనిపొండు. వేంగళ రావు బాబయ్యగారి గుఱ్ఱముపైఁగూర్చుండి నేనుయుద్ధము జేసెదను.

రంగా—(కౌఁగలించుకొని,) నాయనా! నికెప్పటికైన నిఁక వేంగళ రావేదిక్కుగుఁగాక! ఇఁక నీకడసారిముద్దు గైకొని నన్నరుగనిమ్ము.

(ముద్దుబెట్టుకొని,)

గీ॥ అమలచందనకర్పూరసమసుసీత
లత్వమై శర్కరాద్యధికత్వమూచు
నిపుడు సుతముఖంబునఁ బింపుమీరుఁ
బుడమినంత్యపు ముద్దుగాఁ బొలునయ్యె॥ 25

మ—హా! హా! నాచిన్నతండ్రి ముప్పమురిపెము లంతలో నంతములగుపోయెనా!

(తెరలో)

మ. విపరీతంబగు బాహుశౌర్యమున, ని ♦ వీరుండు రామాఖ్యభూ
మిపుఁడా ధర్మయుచావ, గర్వితమతిన్ ♦ మేఘాట్టహాసంబునన్
కృపణాంధంబగు మూఢచిత్తమున, స్వా♦మీ! ఖడ్గమూనించుచున్
ఉపలాంతఃపురమందుఁ జొచ్చుటకు నేఁ♦డున్నాఁడు, సిద్ధంబుగన్ ॥ 26

రంగా—(విని) హా! ఏమిది. ఎంతదారుణము! హృదయమేవ్రయ్యి నేఁ పోయెదను. (తెఱపంకఁజూచి) ఓరోరిక్రూరకర్మా! విజయరామా! నీవిప్పుడెందుబోయెదవురా?

ఉ. పాపుడ! పాపబుద్ధిని, నృ♦పాలురకుం దలవంపుగాగ, ని
రాపరరుద్రమూర్తులు ర♦ణైకవిహారులు, రావువారిపైఁ
జూపఁగ నెంచినావె? రిణ♦శూరిత మ్లేచ్ఛులసేవఁ జేసి, నీ
యేపణఁగింతు, నొక్కక్షణ ♦ మిద్దరినోపిక బట్టుమోఖలా! 27

(నిష్క్రమించును.)

మ—(తనలో) ఔరా! విజయరాముఁ డెంతసూర్తుఁడు!

చ. విమలులురావువారు, పర♦విత్తహరాంచితకార్యభీరు, లు
త్తమభుజవిక్రమోన్నతు లు♦దారగుణాన్వయులు, మానభూషణుల్
సమదరిపుక్షితీంద్రమార♦సద్వరశూరులు, వారిఁద్రుంపఁగా
సమలినబుద్ధిఁజేసె, కను♦సాహసమున్యనృపాలుఁగూడుచున్ ॥ 28

ఇఁక అంతఃపురాంగనల మానంబులుదక్కవని యీ పది. ఏనాటికయినఁ గాబోవు మావంశకర్తయగు సిబాలునొక్కనినైన బ్రదికించుకొనుట నాపరమధర్మము. హా! చినరంగరాయా!

మ. వరరేచర్లకులాబ్ధిచంద్రమ! రణ♦వ్యాసంగ! భాస్వంతసుం
దరరూపా! చినరంగరాయ! భవదో♦ర్దండజన్మాకాలంబునన్
సురమాన్యోత్తమపండితుల్ నిను వర♦క్షోణీశుఁడౌ నంచుఁబ
ల్కిరిగా! యానుడులెల్ల కల్లలె? కటా! ♦ తేబ్రాయమందిట్టులన్ ॥

సీ. జనన వేళలఁ జూచి ♦ ఘనుఁడౌనటంచును
బల్కు జ్యోస్యులమాట ♦ పాడిఁదప్పె
ముఖలక్షణముఁ జూచి ♦ ముందు రాజౌనన్న
వృద్ధులపల్కులు ♦ వితథమయ్యె!
హస్తరేఖలుఁ జూచి ♦ యతివంశకర్తయౌ
నన్న పండితుల ప♦ల్కనృతమయ్యె!
నిపు రాజ్యము సేయ ♦ నీక్షింపఁగోరిన
తలిదండ్రులతలం ప♦తథ్యమయ్యె!
తనకుమారితనికయుఁ ♦ దలఁచుకొన్న
వివాహమైన త్తకోరిక ♦ వియతిఁదప్పె
నన్నుఁ గారాని కోర్కెల ♦ నెపుడుఁ గొంకు
చుండు నాబుద్ధిలీరీతి ♦ సున్నలయ్యె! 30

చిన-రం——అమ్మా! నీవేటికి దుఃఖించెదవు? ఇప్పుడు మన కేయపాయ
మును రాలేదు చూఁడు.

గీ. పరబలాటవీదహన ప్ర♦భావచండ
దానవహ్నిసమానులు ♦ తండ్రిగారు
పవనబెనుగాలి వేగళి ♦ రాపుగారు
అట్టిరొడ్డనప్రభుభయ మేల ♦ నమ్మనుచకు. 31

ను——నాయనా! పరాక్రమనిధులగు మీయిద్దరిబ్బలివారి శౌర్యమిట్టిదని
నేనెఱుంగకపోలేను. కాని దైవమందుల కనుకూలుఁడుగావలయును
గదా! మీపితృపాదులును పినతండ్రియు నేకాక హతశేషులగు చెలి
కాని వెంకయ్య మున్నగాఁగల యోధులనేకులుగలరు. అట్టి వీరా
గ్ర వీరయోధకల్పిత మహాసేనాసాగర యుతుండగు మీతండ్రిగారి
కేసహాయమునక్కఱలేకయే విజయముగల్గఁ గలగులెమ్ము.

(చెలికాని వెంకయ్య ప్ర॥)

వెంక——(తనలో) హా! విధి! నాఫాలతలంబున నెట్టి యవస్థను వ్రాసి
యుంచితివి.

చ. అబలలనెల్లఁ జంపుమని ♦ యామెయి రంగధరాతళిత్రుఁడే
విబుధమనీషియయ్యుఁబటు ♦ వీర్యముఁ జంపుకొనంగ లేక స
ద్విభవసమేతబొబ్బిపుర ♦ వీరపుగాత్రములఁ జంపఁబంచె, నే
నభయత నీది నెటుమాడి ♦ యాగసొనర్చి వాఁడనోకదా॥ 32

(దిక్కులఁ బరికించి) ఓబొబ్బిలి శూరాంగనలారా! ఏలపలుకరు తి
పోయెదరు?

గీ. సాధు రేచర్ల వంశనాశకుఁడనమ్మ
సుతులసతులనుఁ జంపు నీచుండనమ్మ
సర్వనాశంబొనర్చు ♦ జనుఁడనమ్మ
యింతదౌర్భాగ్యజన్మగా ♦ నెటులఁగన్న॥ 33

అకటకటా!

ఉ. మల్లమదేవి! రాజకుల ♦ మాన్యగుణాన్విత! కన్య సూనుల
నెల్లరఁగన్న సాధుగణ ♦ సిరి గుణాఢ్య! మహాభుజాత్యతా
జెల్లియునెల్లవారలను ♦ స్నేహమునంగను సాధుశీల నీ
ద్రెళ్ళఁగ జేయుటేగతిని ♦ , రాజనానుచితక్రియాఁ గదా॥ 34

(సమీపించి "ఉ॥ మల్లమదేవి" అని చదువు)

మ— బాబయ్యా! ఏలకివిచారించుచున్నావు? ఇటుఁగూర్చుండుము.

వెంక—(కన్నీటితో) అమ్మా! మల్లమదేవీ! ఏమిచెప్పగలను?

మ— బాబయ్యా! ఏమి సంక్షోభ మెద? కార్యమేమో శీఘ్రముగఁ దెలియఁ
జేయుము. బొబ్బిలివీరసింహము కుశలముగనుం డెనా?

వెంక—అమ్మా! ఇంతవరకు కుశలియే!

మల్ల—నీవేలవచ్చితివి?

వెంక—అమ్మా! బొబ్బిలిశౌర్యాకారము నన్నుఁ బిలిచి నాకీఖడ్గము
నిచ్చి యంతఃపురమునకుఁబోయి తమకు నిట్లు చెప్పుమనియెను.

మ—ఎట్లు?

వెంక—రంగరాయరాజచంద్రునివాక్యములివి

"గీ. అఖిలసేనాప్రపంచకం బణఁగిపోయె!
శత్రువిజయాశహృదయంబు జాఱిపోయె!
నాతి! కొబ్బిలికుచ్ఛది నాలుబోయె!
విజయలక్ష్మి మనలనింక విడచిపోయె! ॥ 35

గీ. కలికి! వతీఁంపుమిపుడు నా పల్కులట్లు,
తురకలంతిపురంబున జొరకమున్న,
నీవు సహచారిణులతోడ నిశ్చలమతి,
పరమపదమార్గమునను డవలయునబల॥ 36

గీ. పాపరాట్పుమడసెనాచుఁ బాపమతిని
ఒనరవదలిలి మపుడు దిలోదకిముల
కాని, జీవితుఁడేయించు గబురువచ్చె
అతఁడయిన పగఁదీర్చు సుమ్మబలముంగా॥ 37

మ—హృదయేశ్వరునియాజ్ఞను శిరసావహించితిని వెంకయ్యా! విచారింపవలదు. దైవగతినిమనము త్రిప్పఁజాలము. నీవాఖడ్గము నా కొసంగి వెడలిపొమ్ము.

వెంక— హా! హా! నావిధియెంతటి కార్యములం జేయించుచున్నది?
(ఖడ్గమిచ్చినిష్క్రమించు.)

మ—(తనలో) అట్లయినఁ బాపరాజు మరణింపనేలేదా?

క. ఘనకాస్స్వప్నముగల్గిన
మనుజుని కాఁపాడవదెకి మనునందురు, నీ
కనఘా! పాపయ! తత్తిల
వనములరిష్టంబుఁ బాప భయశాంతియగుః॥ 38

ఇఁక నాకృత్యమునందు నేను ప్రమత్తురాలనై యుండరాదు.
(తెరవంకకుఁజూచి,) అమ్మా! వేంకటలక్ష్మీ!

వేంక—(ప్రవేశించి) దేవీ! ఏమిసెలవు?

మల్ల—తల్లీ! ఇటఁగూర్చుండుము:—

గీ. నీజననిచన్నుఁబాలచే ♦ నీవు నేను,
పెరిగియుంటిమి సత్ప్రేమఁ ♦ జిన్ననాఁడు,
అంతటోఁ బోక నిన్ను మా ♦ యమ్మ నాకు
అరణముగ నిచ్చె నత్తింటి ♦ కంపునాఁడు॥ 39

చ. జననివి ప్రేమపాత్రవు ని♦జంబుగ సర్వము నాకు నీవె ; నీ
మనమునఁ దొంటి ప్రేమ నిడి ♦ మైత్రిని జూపఁ దలంచి యున్న నా
కొనరుపవమ్మ కార్యమొకఁ ♦ డుద్ధతి వేడెద నిన్ను నీభవం
బున నిఁక నాకుఁ జేయఁగల ♦ పూజిత కార్యము లేదు ; నమ్ముమా॥ 40

వేంక—అమ్మా! నీవింత వేఁడుటకు తగను. కార్యమేమో వచింపుము.

మల్ల—తల్లీ! ఇటుచూడుము. (రహస్యముగ)

గీ. అమ్మరో! దైవవిధి యలం♦ఘ్యమ్మగుటను
పడవలసినమ్మ! బొబ్బిలి ♦ మశతరువు
ముక్కుపచ్చలెయారని ♦ ముద్దుకుమరుఁ
డితఁ డెమిగులు మాకొలమున ♦ కింకముందు॥ 42

అట్లగుటచేత,

గీ. శత్రులకుఁ జిక్కఁగానీక ♦ సాహసమున
సేనలను నెల్ల గడచి వి♦శేషకృపను
బాలు నతివజగ్గాంబకొ♦ప్పంగఁ జెప్పి
నీవు సామర్లకోటలో ♦ నిలువుమమ్మ॥ 43

వెంక—(దుఃఖించుచు) అమ్మా! తుట్టతుదకు నాకిదియా నీవాజ్ఞాపించునది. నీచరణసమీపమున మరణముంగూడ నందనీయక నన్నటకంపఁ దలంచితివా! నీవిశ్లేషమును నేను భరింపఁగలనా? బొబ్బిలి పౌరాంగనలును పురుషులును వృద్ధ శిశువులును మరణించువారును, నేను జీవించుదాననా? నేనంత పిఱికిపందననియేనా మీతలంపు? నీవెట్లు దామెరవారియింటఁ బుట్టి శూరవనితవయితివో నేను నట్లే జనించి యట్టిశూరురాలను గాననుకొంటివా?

మ—వేంకటలక్ష్మీ! మరణనిశ్చితనై, నిశ్చలమతినై యున్న నన్ను మరల మమకారంబునఁ ద్రోయకుము. మనకు వినశ్వరములగు జీవితములుగాక శాశ్వతమగు కీర్తికాంతదక్కనై యున్నది. ఇప్పట్టున నాదరమును ధైర్య మవలంబింపవలయును. నీవిట్లే విచారించుచు నాలస్య మొనరించినచో కార్యము మించివచ్చును. బొబ్బిలి వంశ రత్నంబుగా నరింపఁ దలచినచో నీవీ బాలకుని సామర్లకోటలోని నా చెలియలు జగ్గాంబకడకుఁ గొనిపోయి యప్పగింపుము. శత్రువుల కనుమానము గలుగకుండ బాలకునకుఁ విప్రబాలక వేషము వేయుము.

వేంక—అమ్మా! చిన్ననాటనుండియుఁగల ప్రేమానుబంధము నొక్కసారిగఁ ద్రెంపుకొనఁజాలక నట్లంటినిగాని, బొబ్బిలి నాకుమాత్రము విశ్వాసనియముకాదా. తల్లీ! అట్లే నీయాజ్ఞ శిరసావహించితిని. కాని (గద్గదించుచు) కాని తల్లీ! నీపాదసేవ నాకింతటితో సరియా! (పాదములపైఁబడి యేడ్చుచున్నది.)

మ—(లేవఁదీసి) దాసీ! విచారింపకుము. ఇదిగో! కుమారుఁడు నిద్రించుచున్నాఁడు, వీనినిఁదీసుకొనిపోవుట కిదియే మంచి సమయము. మేల్కనినచో నన్నువదలఁడు. ఇఁక తల్లియైనను దండ్రియైనను నీకుఱ్ఱనికి నీవును జగ్గాంబయేసుమీ. దాసీ! ఇంకొకమాట. ఈబాలుఁడు మనకులతనఁపువాఁడుసుమా! పెంకెపట్టుపట్టిన నీవోదార్పవలయునే కాని చెల్లెలిమనస్సును కష్టించుకొననీయకుము. ఎన్నఁడు నొకరి యొద్దఁ బెఱగినవాఁడు గాఁడు. చెల్లెలిబిడ్డలతో సఖ్యముగనుండునట్లు నీవనుదినమును బోధించుచుండుము. ఆటలలోఁ బిల్లలను తగవులాడనీయకుమా!

వేంక—తల్లీ! నీవుపోయిన తరువాత నిన్నికార్యము లొనర్చుటకింకను నేను జీవించియేయుండనా? నీయాజ్ఞమాత్రమే మొదలో సెలవిచ్చినా యసువులఁగూడ—(ఏడ్చుచున్నది.)

మ—లక్ష్మీ! ఇదికూడ నాయనుజ్ఞయేకదా! నీవుమరణింపవలదు.

నీవే నాకుమారునకింక యేదుగడ. తల్లిదండ్రులులేని నాకుమారుని విడచి నీవుకూడమరణించుటకు నాచిన్నికుమారుఁడు నీకేమి శత్రుత్వ మొనరించినాఁడు ?

వేంక—నన్నుఁజావకుండఁజేసినావు. (దుఃఖించును.)

మ—దాసీ! నీవేద్వార జగ్గమాంబకు వచింపవలసినపలుకుల నాలింపుము.

"సీ. అవసానకాలమం♦దతిభక్తినియక్క-
మల్లమయంపిన ♦ మనవివినుమ!
చినరంగరావును ♦ చెలియలా! నీపుత్రు
కునిగాఁగ,ననిశంబుఁ ♦ గూర్మిఁగనుమ!
అక్క-చచ్చినదంచు ♦ నాత్మలోనేద్వక,
యమ్మనేనసలెలే ♦ నని తలఁపుమ!
నాకు మారుగనీవు ♦ నాపుత్త్రకునిఁజూచి,
యతివిచారంబు సీ♦వణచుకొనుమ!
చెలియలా! పుట్టినింటను ♦ మెలగునాటి
కోర్కెలిప్పుడు కలలోని♦కోర్కెలయ్యె!
నెన్నిదినములనుండి యో ♦ నిన్నుఁజూడఁ
దలఁచియుంటి నయ్యదియు న♦తథ్యమయ్యె॥ 46

గీ. రణముమానగ మీయూరు ♦ రాఁదలంచి
యుంటిగాని యీలోకల ♦ యుద్ధమిట్లు
మమ్మెముంచుటెఱుంగక ♦ మమతపడితి
నిచటనుండియె ముద్దుల ♦ నిడెదఁగొనుము॥" 47

దాసీ! జగ్గమ్మనాకొఱకై తివిచారంబున మునుంగకుండఁ జూడుము. నాచెల్లెలునాపై నతిప్రేమగలది. తత్ప్రేమను పెంపున నాత్మహత్య నొనర్చుకొనఁజూచును. నీవువారింపవలయుజుమా! మనముమువ్వుర మొక్క-చోఁబెఱిఁగినవారమగుట నీవుదాని శేయముఁజూడుము.

వేంక—అమ్మా! అట్లే.

మ—ఇఁకఁ గుమారుని నెత్తికొనిపొమ్ము. నాయనా! చినరంగరాయా! దైవకృతమగు నిన్ని దయు మనకనుకూలమయ్యె.

గీ. ఏ మహాపతివ్రతనౌక నేని, నీదు
జనకుఁడే సత్యమూర్తియై మనున యేని,
బొబ్బిలిపురంబునేవె సంపూర్ణదీప్తి
నెన్ని నాళ్ళకేన్యాలింతు విది నిజంబు॥ 48

వేంక—తల్లీ! అట్లేయయ్యెడును. (బాలునెత్తుకొని విచారించుచునిలు వఁబడుచున్నది.)

మ—వేంకటలక్ష్మి! ఇఁక నిపు విచారింపక, శీఘ్రముగ చామర్ల కోటకు బయలుదేరుము. శత్రువుల యార్భాటంబు లతిశయిల్లు చున్నవి.

వేంక—(గద్గదించుచు) అమ్మా! నీవు ప్రసంగవని యొఱింగియుండియు నొక్కటియర్థించుచున్నాను.

మ—అదియేమి?

వేంక—అమ్మా! చామర్లకోటకేగి నీ చెలియలికి కుమారునప్పగింతు ను. అప్పటికి యిక నాకు మరణింపననుజ్ఞనిమ్ము. నీవిశ్లేషమును నే ను భరింపలేను. తల్లీ! తల్లీ! (ఏడ్చుచున్నది)

మ—(రౌద్రస్వరూపముతో) వేంకటలక్ష్మి! ఇదేమే! ఎన్నఁడుమీఱని నాయాజ్ఞ నిప్పుడతిక్రమించుచున్నావా? నీవు నాయెడల నవిశ్వాసిని గాదలంచితివా! ఇట్టిదాన వు కుమారునిమాత్రమేలకొనిపోయెదవు. వలదు వలదు. బొబ్బిలి పేరులేకుండఁబోనిమ్ము. ఈకుమారునిఁగూడ నీవేలసంరక్షింపబూనవలయును? ఓ త్రింశత్కోటి దేవతలారా! అ ష్టదిక్పాలురారా! నవగ్రహములారా! సూర్యచంద్రాదులారా! ఇ టువినుఁడు. ఒకదాసి యవిశ్వాసమూలమున బొబ్బిలివంశము పేరు లేకుండఁబోవుచున్నది. మీరెల్లఱు సాక్షులై యుండుఁడు. ఇదిగో గొడ్డనుగోసికొనితిరినట్లు స్వజనులనందఱిం దినినను కడుపుమంట

చల్లాఅని యీబొబ్బిలిపురలక్ష్మికి ఈభైరవస్వామిశిశికి ప్రపంచ మెఱుంగని నాముద్దుబిడ్డని బొబ్బిలివంశాంకురమునుఁగోసి యీహారముగా నిచ్చుచున్నాను. చూచుకొను.

(కత్తి చేతికి కుమారుని లాగుచున్నది)

కుమా—అమ్మా! అమ్మా! (ఏడ్చుచున్నాఁడు)

వేంక—(గడగడవణకుచు) తల్లీ! రక్షింపుము! రక్షింపుము. ఎఱుగక తప్పాడితిని. బొబ్బిలి సామ్రాజ్యసంరక్షణ మహాశక్తి నీవని యెఱుంగక నేనాడిన నాపలుకులం గావుము. (కాళ్ళపైఁబడుచున్నది)

చి-రం—(తల్లినిఁగౌఁగలించుకొని)

గీ. అమ్మరోయిదేటి ♦ యాకృతి రౌద్రమౌ
భయముపుట్టుచుండెఁ ♦ బాపనమ్మ
ఏమితప్పుఁజేసె ♦ తేనునియుంగాన
అమలకరుణగావు ♦ మమ్మ యమ్మ॥ 49

గీ. పిన్నతనమునునుండి కో♦పించియెఱుఁగ
వేల నిపుడాగ్రహించెద ♦ విట్టుతల్లి
ఎఱుగకొనరుచుతప్పు క్ష♦మింపుమమ్మ
తనయుఁడను మ్రొక్కుచున్నాఁడ ♦ దయఁదలంచి॥ 50

(పాదములపైఁబడును)

మ—వేంకటలక్ష్మీ! లెమ్ము! నిప్రమరశించితివేని సర్వజననియగు దుర్గామహాదేవి పాదములకుదప్పినట్లు కుమారా! నీవీ దాసిలక్ష్మితోఁడ మారుమాటాడక చామర్ల కోటకేగుము.

వేంక—చిత్తము. (కుమారు నెత్తుకొని నిష్క్ర)

మ—అబ్బా! ప్రియజన విసర్జన మెంత కష్టమైనపని. ఇఁక నాయవశిష్ట కార్యముందీర్చికొని ప్రశాంతి జెందవలయును.
ఓభగవంతుఁడా! గోపాలకృష్ణా! ఇదివినుము.

ఉ. కూళ మహాన్యదేశదుర ♦ కుంఠితధీబల భూమినేతకుఁ
జాలఁగసాయమై తుదకు ♦ సాటినృపాలుర నాశనంబునుఁ
బోలఁగఁజేయఁజూచునఘ ♦ పూర్ణదురాత్ముఁడునైన దుష్టభూ
పాలుకులంబు నాశమగు ♦ బంధురకష్టములంది కుందుచుఁ॥ 51

(భూమిందన్నుచున్నది.)

ఇందులకు వ్యతిరేకముగ జఱుగుచేని దైవము మిథ్య—సత్యము మిథ్య—ప్రపంచాతీత సర్వశక్తిస్వరూపమగు ప్రకృతిమిథ్య—(ఆకాశముంజూచి) శ్రీపాపరాయా! పూర్వమందున

"ఉ. కుంకుమబొట్టు నోయినను ♦ గొంకక విభ్రుతి కేమనిత్తు, ని
కుంకితనాపు వంతజన ♦ కోమలగాత్రిరో! యన్నయట్టి, యా
పంకిలచిత్తునాల్క, పరి♦పంథులుసూడఁగఁగోసికోసి, ని
వంకకుఁ దెచ్చి చూపెదను ♦ వారిజపత్రవిశాల లోచనా!"॥ 52

యని నీవొనర్చిన ప్రతిజ్ఞ భంగమైనదని విచారింపవలదు.

ఏమనిన—

గీ. ధర్మమే నాశనంబాయె ♦ ధర్మపరులు
రాజువారలు నశియించి ♦ రాజ్యమెల్ల
శత్రుహస్తంబులం బడె ♦ సమయమున్న
నింక భవత్ప్రతిజ్ఞాభంగ ♦ మేమిగొప్ప॥ 53

అందులకు నీవు విచారింపక ఆదమునవచ్చి శత్రుమారణం బొనరింతువుగాక. ఇఁక నాకు గోరఁదగిన యేమియుఁ నిజన్మంబున లేదు. కావున నోఖడ్గరాజమా—

గీ. రమణబొబ్బిలిపురవర ♦ రంగరాయ
దక్షిణకరభూషణ! శత్రు ♦ శిక్షణచణ
పరులచేఁ జిక్కియవమాన ♦ పడుటకన్న
నీవలనఁజచ్చుటేనాకు ♦ నిఖిలసుఖము॥ 54

గీ. ఏసతి పతికి రాసిచే ♦ మృత్యువన్న
నతిముదమునందె నాచంద్ర ♦ మతికిఁ గూడ
నదిలభింపకపోయె నా♦కట్టిదిపుడ
యాచితంబుగవచ్చెనా♦హా సుభాగ్య॥ 55

ఓఖడ్గరత్నమా!

చ. నిరతముపాతిక్రియాపరత ♦ నిల్వఁగనోడెను రావువంశ నే
వరుఁడయిమెప్పు రంగనర♦పాలకు ధర్మసుపత్ని నై కను నే
నరయఁగనిర్మలాత్మ నన♦యాంబ కులంగుణనేనిసఫునా
కరనిముసంబులో పతి ప♦దాంబుజసేవనుగూర్చు ఖడ్గమా॥ 56

(పొడుచుకొనిభూమికొఱగుచున్నది.)

తృతీయాంకము

సంపూర్ణము.



ప్రచండ బొబ్బిలి నాటకము.

చతుర్థాంకము.

(యుద్ధభూమి)

(తెరలోఁగలకలానంతరమున)

ఓబొబ్బిలి విజయానగశోభయా సేనాసమూహములారా! ఏమి యీకోలాహలము?

గీ. జలదకోటివిలయమట్లు ♦ చదలనెల్ల
నలుపుగావింపఁబోలు సో ♦ గానదిపొంపఁ
బుడమిదిగ్గిరింపఁబిరుగంగఁ ♦ బోలు; లోక
ముక్కలెల్లఁబుట్టెనో ♦ మిక్కుటముగ॥ 1

మఱియును

క. రంగారాయని శౌర్యము
వేంగళరాయనిబలంబు ♦ వితయమ్యోనో కో
భంగముఁబొందఁగ నేఁటికి
రంగస్వాతంత్ర్యమునఁ ♦ రా! రిపుబలముల్॥ 2

(ఇది చూళిక)

(పిమ్మట కిలకలమును వినుచు వేంగళరాయఁ ప్ర॥).

వేంగ—(తనలో)

చ. ప్రళయపయోదభీకర సు ♦ రప్రకరాకుల గర్జమానమై
విలయపయోధసప్తక వి ♦ శేతమహారవసన్నిభోగ్రమై

చలమురువాయువారిధర ♦ సాత్త్వికరౌద్ర రవానుకారమై
పొలికలనన్వినంబడెను ♦ భూరిరవంబది హేతువేమొకో॥ 3

సరియే ఆలోచింపవలసినదేమున్నది?

శా. రంగారాయఁడ శేషచండతర ధైర్య ప్రాభవోపేతుఁ డు
త్తుంగాఖండ శరాసనుండు విలస ♦ త్తూణీరహస్తుండు; శౌ
ర్యాంగారోజ్వలదీప్తమూర్తియతఁడ ♦ య్యాజిన్విజృంభింపఁగా
భంగంబందుచునుండె శత్రుబలమా ♦ పన్లేమినబ్బిమునిరే॥ 4

ఇఁక నేనుకూడ తడవుచేయక సోదరవత్సలుండగు నన్నగారికి సహాయముఁ జేయ రణరంగమునకుఁ బోయెదను. (పోఁబోవును)

(తెరలో)

ఓపద్మనాయకా ఖండసేనావలయిత చమూయోధులారా! వీరులారా!

చ. మరలుఁడు భండనేచ్ఛవిడి ♦ మార్గముఁజూచుకొనుండు; పర్వతో
పరితలఘోరవన్యవిట ♦ ప్రపబలాంచిత భూమికిఁ; వృథా
మరణమునందనేమిటికి? ♦ ప్రాణముదక్కిన జీవనంబెటో
జరుపఁగవచ్చు పారుఁడిఁక ♦ స్వామిగతింపఁగ దిక్కులేమిచేఁ॥ 5

వేంగ—(ఆలకించి) ఏమిది? ఈసేనానాయకులు దిక్కులేనివారలై పోవనేల? (క్రోధముతో) ఓరోరి క్షుద్రులారా! పిఱికిపందలారా! ఏమనుచున్నారు.

గీ. పారిపోయెద రేలనో ♦ పందలార!
పిఱికితనమెఱుఁగనియింటఁ ♦ బేర్మిఁబుట్టి
బొబ్బిలికి నపయశము తేఁ ♦ బూను మిమ్ము
కండకండలుగాఁజేయ ♦ గావలదె? 5

అదియునుంగాక

మ. ప్రతిపక్షానిలధీభుజంగమగు మద్భ్రాతుండు రంగావనీ
పతియే బొబ్బిలి రౌద్రసంగర మహా ♦ భారంబుపైఁదాల్చె; సం

గతసైన్యాంతరవీరులార! వెలివంగాఁగారణంబేమి? మీ
విలతారాతిబలాగ్నినార్ప, ఘనులై వేవేఁగరారండహో॥ 7

(తెరలో)

అకటకటా! రంగారాయఁడింకను దక్కియున్నాఁడా?

వేంగ—ఏమిది? రంగారాయసోదరుఁడే దక్కియుండలేదా! ఛీ! ఛీ!
వృథాఽమంగళపాఠకబాలిశులారా! పాపాత్ములారా! ఏమంటిరిరా

మ. బలవాతంబునఁగ నబ్బులేఁడు నిలముంపక, ఘోషిలన్లేదు; పో
ర్సలుపంగస్త్రిహాకోటి యెల్ల యెడలన్ సాచారిగా లేదిఁకన్
తలక్రిందై చనలేదు విశ్వములు, భూతప్రేతలల్లాడలే
దలతింబాపములేల నగ్రజుని మీరాడంగ యుద్ధావనిన్॥ 8

(తత్తరముతోడ రాముఁడు ప్ర॥)

రాము—దేవా! రక్షింపుము! రక్షింపుము!

వేంగ—ఏమి! సోదరుండగు రంగారాయని యంగరక్షకుఁడు రాముఁ
డా? ఓరీ! ఏలఁయిల్లు దైన్యమున నన్నగారినివిడిచి నావద్ద వాపో
యెదవు?

రాము—అకటకటా! రంగారాయఁడింకను దక్కియున్నాఁడా?

వేంగ—ఏమీ! రంగారాయాగ్రజుఁడే లేఁడా! హాసోదరా!

(మూర్ఛిల్లును.)

రాము—అయ్యో! ఈదారుణవర్తమానశ్రవణంబున నీబాలకుండిట్టె
మూర్ఛపోయెనే! ఏమిచేయవచ్చును? ఈకుమారుని శ్రమవాయ
సీతడిసిన యుత్తరీయముచే విసరెదఁగాక—

(అట్లుచేయుచున్నాఁడు.)

వేంగ—(లేచి) హా! రంగారాయభూపాలకా! హా! విజయబాబ్బిలి
పట్టభద్రా! హా! సహోదరవత్సలా! హా! ప్రియభ్రాతా! (కంట
తడిపెట్టుచున్నాఁడు)

రాము—అబ్బాయీ! పరాక్రమహీనులగు నితరులవలె నీవుకూడ నిట్లు బేలవై దుఃఖింపఁగూడదు. రాచపుట్టుకఁబుట్టిన మాయ న్నగారు వీరపురుషోచితమగు రణమరణమునందుటయం దసహజ మేమున్నది.

వేంగ—రామా! నేనేమని యుపశమింపఁగలను.

గీ. నాకు సైదోడు భూపుండు, ♦ నాగుకుండు,
కూర్చుమన్నిఁడు రణమునఁ ♦ గూలుచుండ
నెవ్వఁడో వచ్చి మృతివచ్చె ♦ నంచుదనుక,
నుంకియును లేనివాఁడనై ♦ యుండవలసె' 9

రాము—విధికృత్యముల కెవ్వరేమిచేయఁగలరు?

వేంగ—అయ్యా! అట్లయిన నీప్రశ్నకుఁ బ్రత్యుత్తరమిమ్ము.

ఉ. ఆమెన, నగ్రజుండు ప్రళ♦యార్కునిఁబోని వెలుంగ, భూరితే
జోమయుఁడైన యాకృతికిఁ ♦ జూడఁగనెందు దెసంగలేదె వేగుఁగా
దే! మదరాతిమోసమున♦లేదృగవారిద నంక్క కప్పెనే!
యేమెయిఁగల్గెమృత్యువది ♦ యెప్పుడఁ జెప్పఁగదయ్య! సూతుఁడా!॥

రాము—దేవా! వినుము. అన్నగారుమల్లమాదేవియంతఃపురమున, నిన్న నివసించియుండ, బెసదంబుగ రాజామునందలి తాండ్రపాపా రాయని మరణవార్త తెలియవచ్చెను.

వేంగ—(శోకవేగముతో) ఏమి? నాప్రియుఁడగు బావ తాండ్రపాపయ్య మరణించెనా? హా! ఇఁకేమున్నది! (మూర్ఛిల్లును.)

రాము—అయ్యో! ఈతఁడు నిశ్చయానిశ్చయంబులాలింపఁజాలక, క్షణక్షణమునకును మూర్ఛిల్లుచున్నాఁడు. ఏమిచేయవచ్చును?

వేంగ—(లేచి,) హా! పాపారాయాగ్రణీ! ఎంతలోన స్తమించితివి?

గీ. అస్తమించితె! పాపరా♦యార్యశశి!
అస్తమించితివే! నర్థి♦తారనిచయ!

అస్తమించితే! రంగరాయాభిసారి!
అస్తమించితె బావ! నేఁడాహవమున॥ 11

(క్రోధముతో లేచి,) రామా! చూఁడుము.

గీ॥ పరమగతి కేగె నాభ్రాతృవత్సలుండు,
బావ, రాజులలోన నెబ్బడి యెభూమిఁ
గాన, వారల కుపకారిఁ గాక నేను
బ్రదికియున్నాఁడ జీవచ్ఛవంబనగుచు॥ 12

(కొందరతో నడచుచు) రామా! నాకిప్పుడేరణమునకు దారిఁ జూపుము. ఇఁకనేనుమాత్ర మీ మెుంజీతనువును ధరింపనేల?

రాము—(అడ్డమువచ్చి) దేవా! ఇప్పుడు దేవర కొందరపడఁగూడదు. నామనవి నించుకయాలింపుడు!

వేంగ—(అనాకర్ణితముగాఁ ద్రోయుచు) ఓరినిర్లజ్జా పశుప్రాయుఁడా! ఏమనుచున్నావు?

గీ. పూజ్యుఁడగునన్న దివికిఁ బోయియుండె
బ్రాణసముఁడగు బావ భూపతితుఁడయ్యె
నయిన సమరేచ్ఛవిడుమంచ నెదవీవు,
లేదొమానంబు రోషంబు లేదొ నీకు?॥ 13

రాము—దేవా! నామనవినాలకింపుఁడు. నామాటలను సంపూర్ణముగనాలింపకమున్నె దేవర నన్నకారణముగ నిందించుచున్నారు. ఎవ్వఁడో దుర్మార్గుఁడు పాపారాయని యన్నృతమరణవార్తను సహోదరునకెఱింగించెను.

వేంగ—ఏమి? అట్లయిన నిజముగ పాపారాయఁడు మరణింపలేదు గదా!—(వాత్సల్యముతో నాతనిచేయిఁ బట్టుకొని) రామా! చూఁడుము.

గీ. అన్నమృతికి, శోకాకులమైనమనసు
బావమరణంబు వినుటచేఁబాడువారె

నందుచే శోకమున నట్టులాడినాఁడ
నుర్విఁబడ బోవ, మాకిఁకేమున్న దయ్యా॥ 14

అట్లయిన నన్నగారి వధావిధానమును వినుపింపుము.

రాము— దేవా! అట్లు పాపారాయని యమృతమరణ వృత్తాంతము నాలకించి ప్రభువరేణ్యుఁడైన రంగారాయఁడు దేవీసహితుఁడై శోకవేగంబున మూర్ఛమునింగెను.

వేంగ— ఎంతకష్టమెంతకష్టము. తరువాత.

రాము— తరువాత దేవా! దేవేరియగు మల్లమాదేవియు నన్నగారును పాపారాయనికిఁ దిలోదకంబులు వదలి రణోన్ముఖులై ప్రాణంబులపై నాశవీడి చినరంగారాయనికి రాజ్యంబప్పగించి, దేవరకిట్లు మనవి సేయుమనిరి.

వేంగ— రామా! ఎట్లు?

రాము— దేవా! అవధరింపుఁడు.

"ఉ॥ ఈడునఁ బిన్నవయ్యుఁ గర • మీ వ్రగురుండవు నాకు బుద్ధి, నిం
కోడుటొ గెల్చుటో యరుల • కోటని వీడకు మెవ్వరుకొమ్మికన్
వీడుము ప్రేమ నాపయిని • వెంగళరాయఁడ! నాకునొక్క మా
టాడిచి యున్ననిద్ధు వికు • మేనుగతింపఁగ నాత్మశాంతికై॥ 15

మఱియును,

గీ. రావుకులమణి చినరంగ • రావు గలఁడు
విజయమబ్బిన నృపుఁ జేసి • వెల్మజనుల
నేలఁగాఁ జేయు భరము నీ • దే కుమార!
గడచుచుంటిని నేను స్వ • ర్గపురిఁ జూడ॥ 16

అదియునుంగాక.

ఆ. తండ్రిగారికింక • ధర నివాపజలంబు,
లేను షీడువ సంభ • వింపదింక

కాన, నాకు మాఱుగా నీవు విడువక
తెండ్రిగారికొసఁగు తర్పణములు ॥" 17

వేంగ—రామా! అన్నగారు నాపై దుర్భరమగు భారమును మోపుటలో నాయన యభిప్రాయమేమి?

గీ. అఖిలబాధువినాశనం బయినపిదపఁ
బ్రీతి జినరంగరాయుని పేరుమీఁద
సర్వసుఖభోగములను రాజ్యంబు నెల్ల
నేల, నాచేత మిఁకననుభవించుమనుకొ! ॥ 18

సరే! దానికేమి? అన్నగారి పరాక్రమము భండనరంబున నెట్లు మొక్కపోయినదో దానిని వచింపుము.

రాము—హరిహరీ! అంతపనిజరుగలేదు. తరువాత రంగారావు గారాహవరంగంబున నఖండలిప్తరజితరుచియుక్తంబగు కరవాలంబును ధరించి ప్రత్యక్షరుద్రుండన నొప్పారుచు నరులకుఁ దేరి చూడనలవిగాఁడయ్యె! అంతమధ్యమార్గంబున దురాసంధుఁడయిన విజయరామహతకుండు తారసిల్ల నాక్రూరునొక్కుమ్మడి నారసంబుల నిరసంపఁజేసె.

వేంగ—తరువాత.

రాము—తరువాతనో దేవా! వారిరువురును చిరకాలహృదయగుప్తమగు వైరానలంబు ప్రజ్వరిల్లఁ బ్రళయమోయని సర్వసైనికనికాయంబులు తల్లడిల్లి నివ్వెఱగంది తమతమరణంబులుమాని చూచుచుండ నాభూపాలకులిరువురును మహాహవమొనర్చుచుండిరి. అప్పుడశ్వంబులరింఖానినదంబులచేతను సైనికనికాయంబుల ప్రబల కోలాహలాట్టహాస స్వనంబులచేతను ఖడ్గంబులొండొంటితొనరసికొను నప్పుడుద్భవిల్లు ఖణంఖణశబ్దంబులచేతను చెవులుగింగురుపడుచుండెను. విశ్వమెల్లధరాపరాగంబుచే నిండి మిన్నుమన్నెఱుంగరాక ప్రబలహాలపాలంబున సైనికులు చీకాకుపడుచుండిరి.

వేంగ—రామా! రణమునినంబారుపిటికిపంద కీశౌర్య మెక్కడనుండి వచ్చెనురా?

రాము—అదియొకకాలప్రాతికూల్యము మహారాజా!

వేంగ—కావచ్చును.

క. నరులకు నొక్కొక వేళలఁ
గర ముద్రేకాత్యవస్థ ♦ గల్గుచునుండున్,
నరవైరికర్ణు డుద్ధతి
వరబలుఁడా ధర్మరాజు ♦ బాధించినటుల్ ॥ 19

తరువాత నేమైనది?

రాము—అప్పుడువారలెఱుంగరాకుండ క్రూరుండగు హైదరుజంగు వెనుపాటునవచ్చి విజయరామునితోడ నోడలెఱుంగక యుద్ధమొనర్చు రంగారాయని నల్లమందునంగాల్చివేసెను. ఆడనే భూపాలకుఁడు హా యని నేలఁగూలె.

వేంగ—(ఆగ్రహముతో) హా! హైదరుపాతకా! క్రూరకర్ముఁడా!

ఆ. అతియధర్మయుద్ధ ♦ మందు నమాయన్న
నంతమొందఁజేసి ♦ నట్టివాఁడ
వౌర! పాపకర్మ! ♦ యనినింతముక్కలు
గానొనర్పనఘము ♦ గలదె? నిన్ను ॥ 20

రామా! అభిమానియు సుక్షత్రియవంశ సంభూతుండును నగు నన్నగారు కరకు తురకచేతనే వధింపఁబడిరా!

రాము—కుమారా! అట్లు జరుగలేదు. అట్లు హైదరుజంగువలనఁ గాల్పఁబడి యన్నగారు తన్ను నటుకవచ్చు నామ్లేచ్ఛుని బారింబడకుండఁ దామే స్వర్గంబునకు దారిఁజూచుకొనిరి.

వేంగ—(శోకముతో) హా! సర్వలోకైకవీర! హా! రాజ్యలక్ష్మీకర గ్రహణాతి శుభలక్షణ సమన్వితా! హా! సోదరా!

సీ. శ్రీరాగసంపద ♦ చేమించునీయాంధ్ర
భూమి శోకతిపీడి ♦ పోయితయ్యా
అరివీరపద్మము ♦ ఖారిసోముఁడవైన
నీవెట్టులరులచే ♦ నీల్గితయ్యా
కన్నడసేయకఁ ♦ ఘనయుద్ధమొనరింతు
వట్టికి వేగని ♦ నడగితయ్యా
సావేరికొనికోరి ♦ సమరంబుఁజొచ్చిన
భాతినామొనెట్లు ♦ బలితినయ్యా
నాథనామక్రియాలేక ♦ సాధువెల్ల
వంశమీరారిపులబలరోగ ♦ వశముచేత
నాశనంబగుఁగాఁబోలు ♦ నాథుఁడైన
రంగరాయఁడు కూలుట ♦ రణమునందు॥ 21

శా. భూపా! లాఁప్రదరెప్పి యుద్ధమున నే♦పుంజూపి వేగఁగా
పాపాత్ముల్గన శత్రుభూపతులు న ♦ వశియులాగూల్చి మా
యేపు శాపెదరించు రెమ్మ మునం ♦ దీవింక నిఃఖాపఁబో
కాపాపాత్ములు వెల్లభూపతులచే ♦ నాతంబుగాకుండ నే॥ 22

రామా! శత్రు గ్రాపాటి కన్నగారిగ్రాంచి యంతఃపురముం బ్రవేశింతురుగాన మ ముల్త్రిదిఘీ యత్నముం జేయవలయునరమ్మా పోదము.

రాము—దేవా! అదియీవరకే యయ్యింది. రంగారావుగారు సర్వాంతఃపురాంగనామణులను చెలికాని నోకయ్యచే సంహారింపఁజేసిరి. దేవరవధూనికయగు మల్లమాదవి తన తనప్రాణత్యాగమొనర్చుకొనెను. దేవరభార్యయగు నూతనవధువిదరికే స్వర్గంబున—(నోరు మూసుకొనుచున్నాఁడు)

వేంక—స్వర్గమున నాకై కాచుకొనియున్నదా! హా! గొన్నెలివనితలారా! స్వర్గస్థలయితిరా!

ఆ. భర్తలెల్లననినిఁ ♦ బడిపోవమీకేల
జీవనంబు? ధనము? ♦ సిరు లవేల?
అమరలోకసౌఖ్య ♦ మరులచేఁబడకుండ
నాదమేలుగాదె ♦ యంగనలకు?। 23

మీరు మంచిపనిజేసితిరి. రామా! మల్లమాదేవి మరణించెనని చెప్పితివిగదా! మావంశాంకురమగు చినరంగారాయనిసేమి చేసినదిరా?

రాము—దేవా! మల్లమదేవిగారా బాలకునకు బ్రాహ్మణవేషమువైచి దాసీ లక్ష్మిచేతికిచ్చి సామర్లకోటకుఁ బంపి పినతల్లి జగ్గాంబకడకంపు చుండఁగా మధ్యమార్గంబున హైదరును విజయరామరాజును వారిం బట్టి బంధించి బుస్సీదొరకడకుం గొనిపోయిరి.

వేం—ఆవిజయరాముఁడు నాకుమారునొక్కని బ్రతికిపోనియ్యకున్నాఁడే!

రాము—దేవా! అంతపనియుజరుగవలసినదేకాని కుమారుంజంపుమని విజయరాముండనఁగా బుస్సీ కరుణాళువై విజయరామునిపై నాగ్రహించి కుమారుని దనకడనుంచుకొని సంరక్షించు చున్నాఁడు స్వామీ!

వేంగ—హా! మరాసాబూసీ,

గీ. కలుకుకులమునఁ బుట్టిన ♦ కష్టజనుఁడ
వీవె కరుణామయుండవై ♦ యొసఁగినావు
క్షత్రియాన్వయజాతుఁడై ♦ కష్టుఁడయ్యె
విజయరాముఁ డేమనవచ్చు ♦ విధికృతంబు॥ 24

ఓరోరి కఠినకర్మా! విజయరామా!

మ. మనమా నీయది వజ్రమా! ఖలమతీ! ♦ పాషాణముల్గంటివా!
తనయుల్లేరురనకు? రాకొమరునిం ♦ దారుణ్యసౌందర్యరూ
పుని, గోయంగనుచేతమొల్లలరె? పాపుం డదయుండమాలి నీ
తనువు న్ముక్కలుసేయ కేవికుతునే ♦ దౌర్భాగ్యదామోదరా॥ 25

రామా! ఇంతపనిఁజేసిన విజయరాముని హైదరుని వధించుటకు నాచిత్త ముత్తలంపడుచున్నది. కావున మనమతి శీఘ్రముగ రణోన్ముఖుల మగుదము రమ్ము.

(తెరలో)

ఓహో! బొబ్బిలి వీరభటులారా! ఇటువినుఁడు

స్రగ్ధర.

నేఁడే భ్రాతృంబు సార్వ ♦ సియుతిబొంగులుమ♦న్నాఁడు, పౌరుల్నశింపన్
పాపాత్ముల్ జెల్లఁజూడ ♦ న్మదినివగపు ను♦త్పాతముల్పుట్ట ఖడ్గం
బాడింపం జేయు రాలే♦కలఘురణమునన్ ♦ దాతురుండైన మీరా
జేశ! మీవేంగళాఖ్యుం♦డెపుడు కనుఁగొనన్ ♦ నేనపేక్షించినాఁడన్

వేంగ—(విని) రామా! అది విజయరాముని కంఠమువలె నున్నది. ఇప్పుడే పోయి మనబలంబుల నాయితము సేయుము పొమ్ము.

రాము—చిత్తము. (నిష్క్ర—)

(విజయరామరాజు, హైదరుజంగు ప్ర॥)

హైద—రాజాసాహెబ్! వెంగళ్రావ్ పూలక్ నుండోసూస్తే తుమారా పౌరుసంసెప్పొనే లేదుగా! అరే! వెంగళ్రావ్ పిర్కి పందాసూస్తాంక్యాజీ?

విజ—ఖాన్ వర్యా! అట్లుగాదు.

గీ. వేంగళాఖ్యుండు లోఁగైక ♦ సిరిఁబగుఁడు
నేఁడు భ్రాతృశోకమునను♦న్నాఁడు సుమ్మి
రౌద్రభీషణరూపియై ♦ రణముసేయు
నిదిగాంబునఁదప్ప, దఃహీనబలిమి॥ 27

ఇఁక మనమాతనితో సంభాషింతము రండు.

(ఇరువురును సమీపింతురు.)

విజ—ఓ వేంగళరాయకుమారా! నీప్రియానుజుం జంపుట నీకనిష్ట దాయకమయ్యెను,

గీ. సకలవెల్మప్రభుండు, రాజద్గుణుండు,
అసమతేజుఁడు నీయున్న ♦ యామహాత్ము
మడియఁజేసితి రాజధర్మంబుకలిమిఁ
గాన, నాగ్రహమందెదే! ♦ కడగి యిపుడు॥ 28

వేంగ—(రోషముతో) ఓరోరి స్వప్రతాపకథనపాఠక! రాజోచితకృత్యంబున కింతగర్వింప నేల? అదియునుంగాక,

గీ. మోసమునఁ గూల్చె హైదరు ♦ భూమిపతిని
సోదరుం డాత్మశక్తిచేఁ ♦ జొచ్చెదివికి,
నంతమాత్రన సిపాయుషాభిమాన
ములనుఁ బొగడుచునున్నాడు ♦ మూఢచిత్త॥ 26

విజ—ఆఁ! ఏమి? ఇంకను చింతచచ్చినను పులుసు చావలేదుగా?

గీ. జలములింకిపోయిన నట్టి ♦ సరసిలోని,
నకుకుమత్స్యముఁ బోలియున్నాఁడ వీవు
సర్వసైనికవాహినుల్ సమసిపోవ,
వెల్మవంశాబ్ధి నేల గర్వింపవింక? 30

హైద—క్యా! క్యా! వేంగళ్రాయుడ్కు యుద్ధంసేయివాలా బుద్ధీవుందీ యింకా! అన్నల్సచ్చి తమ్ముల్సచ్చి యింకా యెందుక్కావోస్ బత్కాలేదా! ఇదీ విజయరాంరాజ్కు కాళ్లూ పట్టీ బ్రతిమాల్తే రాజ్యం తిర్గి మీకీ యిచ్చివేస్తాం. అల్గాసేయివోస్.

వేంగ—(మహాక్రోధముతో లేచి) ఓరీ! మ్లేచ్ఛఖండాలా! ఏమంటివి?

గీ. విజయరామరాజు ♦ విమదానధనమొల్లఁ
దలకునెక్కు ఛీ! యధర్మ! బుస్సి
కతికుబోధనమున ♦ నలుకఁగల్పించితి
వీవు; నిన్ను ద్రుంప ♦ కెట్టులోర్తు? 31

గీ. అధికదుర్మార్గుఁడైన మాయయరిపదములఁ
బట్టుమని పల్కినట్టి నీపాపహృదయ

దోషములు బోవఁ ద్రుంచెద ♦ దురితకర్మ!
కాచికొమ్మిదె వచ్చెను ♦ ఖడ్గధార॥ 32

(నఱుకఁ బోవును.)

హైద—(భయపడుచున్నాఁడు)

విజ—(అడ్డమువచ్చి) ఓరీ! శూరమ్మన్య! ఇఁకచాలును.

గీ. ప్రేలఁబోకుము తెగనిల్చి ♦ భీతివిడచి
చేవనోటిలోఁగాక చే♦ జేతఁజూపు

వేంగ—అటులఁజూపెదనరమ్మురమ్మని ♦ వడచిపరచు
నెగురుటెల్లనుమానెప ♦ నీక్షణంబె॥ 33

(లాగికొనిపోవుచున్నాఁడు)

(అందరుఁ నిష్క్రమింతురు)

చతుర్థాంకము

సంపూర్ణము.



ప్రచండ బొబ్బిలి నాటకము.

పంచమాంకము.

(విజయరాముని శిబిర సమీపమునందలి యుద్యానవనమున విజయరామరాజు అతనిభార్య ప్ర॥)

విజ—సీ॥ కాఁబోలుశోకము ♦ క్కుటిలవిశాత్రవసభూ
దారశాసూచిత ♦ ధూమశిఖలు
కాఁబోలు పైశాచి ♦ కశ్రేణులల్లదే
రిపుతనుస్రుతజసం ♦ ప్రీతమతులు
కాఁబోలుప్లుష్టారి ♦ కాష్టసంఘంబులు
స్వప్రతాపార్జిత ♦ వహ్నిశిఖలు
కాఁబోలుప్రళయసమే ♦ ఘప్రవాతనినదంబు
వైరానలోద్ధూత ♦ వారిదములు
రిపుజనాంచిత సంతతా ♦ రిష్టదంబు
భూరిజంబూకరవముకాఁ ♦ బోలునిది
కదనరాతులహృదయశో ♦ కంబుజూపు
పొగులుచుండు నేపులు కాఁ ♦ బోలునిప్డు॥ 1

ప్రాణేశ్వరి! చూచితివా!

మ. కదనోత్సర్జిత సైనికప్రకరము ♦ గన్గొంటివే! భూరిసం
పదలెల్లంబాలుపేద సంగరభవా ♦ త్పాతంబులంగాంచి తా

మొదలో ధైర్యముఁ గోలుపోయిరి; మహా ♦ హీనప్రతాపోద్ధృతుల్
మదసాధారణసైనికుల్గదిసి భీ ♦ మప్రౌఢి వెంటాడఁగన్ ॥ 2

భార్య—ప్రాణేశ్వరా! ఏమియిది? ఎన్నఁడునాడని మాటల నాడుచున్నారు? లోకంబున నుప్పతిల్లిన యశుభసూచక కృత్యంబులెల్ల మనశత్రులకే కల్పించి సంతసింప నేల? అవి మనకుమాత్రమేల నరిష్టదాయకంబులు కాఁగూడదు? అదియునుంగాక మీరనిన "మహాహీనప్రతాపోద్ధృతుల్" అనుమాటయు "మదసాధారణసైనికుల్" అనుమాటయు నామనంబునం దల్లీల శంకం గల్పించుచున్నవి?

విజ—(ఆలోచించి) సరే దానికేమి? ఓ భీరురాలా! ఏమిది?

గీ. సకలబాంధులు సిరులు రా♦జ్యంబుఁబోవ
నరిసమాక్రాంతమైక్రాలు ♦ నవనిలోన
నింక వెల్లాల కేల లభి♦యించు జయము?
సాంధ్రతాశక్తి నిఁకఁగూడ ♦ జయముగలదె? 3

భార్య—నాథా! ఏమోకాని, నాకాపాపారాయనిం దలంచినంతనే గుండెలలో నేమో భయమగుచుండును. రాజాములోనున్న యాపేరుఁ డేవేళవచ్చి మనపైకువ్రేత్తుగ నుఱికి సంహారించునో తెలియరాదు. అనుక్షణమును నాకాతఁడు కన్నులలో మెసలుచుండును. పగఁబూని కలుగులోదూరిన త్రాచుపామువలె నాతఁడు మనలపై నెంతో ద్రోహముఁదలపెట్టి రాజాములో సమయమును వేచియుండలేదుగదాయని సంశయ మొదవెడును.

విజ—వెఱ్ఱిదానా! నీకిదేటిచింత?

గీ. బొబ్బిలికిసైనదొరలెల్లఁ ♦ బోవఁబోవ
జిక్కి శల్యమై హతహింత ♦ క్షితిని నేడు
పాపరాయఁడు పౌరుష♦వంతుడగుచు
దృంచునరుల ననియెదు; పీ ♦ ఱిడివిగావె? 4

భార్య—ప్రాణేశ్వరా! నిన్నటిరేయి నేఁగనిన, దుస్స్వప్నమిప్పుడు నన్నింతగాఁ గలంచెడునని తోఁచుచున్నది.

విజ—(వీపుపైఁ జేయివైచి) వెఱ్ఱిదానా! వనితల సహజభీరుత్వమును వదలఁజాలవైతివిగదా!

క. మతిఁగలచు విషయమేదే
నతిమాత్రంబుగనుఁ గల్గెనా యది యెల్లన్
సతులు జగమే మునింగిన
గతిఁదలఁతురు సహజమాట ♦ కసుభీతి మెదన్॥ 5

అదియునుం గాక

గీ. క్షితిని దినకార్యచర్యలఁ ♦ జేయుపనులు
ననెడుమాటలు హృదయాను ♦ గుణములగుచు
రేలస్వప్నంబులటుఁదోఁచు ♦ వేలవగుచుఁ
జాలునేటికి వెఱపొందఁ ♦ జంద్రవదన॥ 6
అయినను నీస్వప్నవృత్తాంతమేమో వచింపుము.

భార్య—ప్రాణేశ్వరా! నిన్నటిరేయి నాస్వప్నంబున నొక వికృతాంగుఁడగు శ్యామలదీర్ఘకాయుఁడు నాటెపొటుకు గన్పట్టె నట్లయ్యె. అంతనాతఁడు నన్నుఁజూచి, "యోసీ! నీభర్త మల్లమదేవి ముండ మోసిన మూడుమూళ్ల రణమిచ్చెదనని యెగఁదా! ఇప్పుడు జాతర యెవ్వ ఱికున్నదో చూడు" మని పలుకుచు నామాంగల్యముం ద్రుత్తునియలు గావించెను.

విజ—చేలా! ఉరువిక్రమాన్వితుండనగు నాకు సతీతిలకమవై సింహ కిశోరసామ్యులగు కుమారుల తల్లివై యున్ని యేండ్లువచ్చిన నికింకను స్త్రీజనసహజ భీరుత్వము వదలినదిగాదు.

(సేవకునితో, చిన విజయరామరాజు ప్ర॥

విజ—నాయనా! చినవిజయరామా! యిటురమ్ము,

చి-వి—(వణకుచు,) నాయనగారూ! రక్షింపుఁడు రక్షింపుఁడు.

భార్య—(దగ్గఱకుఁదీసికొని) చిన్నతండ్రీ! నివిట్లువణకుచున్నావేమో యీ! మనకేమియు నప్రియముసంభవింపలేదుగద !

చి-వి—నాయనా! నేనిప్పుడు నిద్రించుచుండ, నొకదుస్స్వప్నము వచ్చి యింతవరకును భయముచేఁ బీడింపఁబడుచునే యున్నాను. అబ్బా! బొబ్బిలిపులియని తలంచినంతనే హృదయము బ్రద్దలగుచున్నది.

విజ—(తనలో) ఇదేమి? కుమారుఁడుగూడ దుస్స్వప్నభయపీడితుండే యయ్యెనా! అనిమిత్తహృదయవ్యథాకరంబులగునీదుర్నిమిత్తంబులకేదేని, నిమిత్తముండకుండునా?

సీ. నరునిభావిశుభాశుభ ♦ పరతలెల్ల,
నాలుతనేదోవిధంబుగఁ ♦ దోచుచుండు
నవనిసంసారనాశనం ♦ బగునదనున,
నింటికిప్పసఁబుల్లుఘోషించునట్లు॥ 7

(ప్రకా) కుమారా! అంతమాత్రమున విచారించెద వేటికి? నీకుగల్గినదుస్స్వప్న మెట్టిది?

చి-వి—జనకా! నే నకాలమున నీదినమున, నిద్రించుచుండఁ నొకదీర్ఘకాయుండగు వ్యాఘ్రముఖుండొకఁడు దిగ్రుడించుచు నాపైకురికివచ్చి నన్నుఖండించినట్లును- నిద్రించుచుండిన, మీావక్షముంజీల్చినట్లును స్వప్నమునఁ గాన్పించెను.

విజ—(తనలో) ఆహా! ఏమిది? నావామనేత్రమేటికి కదరుచున్నది? ఇందేమయిన నర్థముకలదా! అహా! అదిగో!

గీ. నిలచిగృహమందు తల్లకిందు ♦ పులుగులఱచు
పట్టపవలు దివాంధము ♦ లప్రబల ఘోష
ములనొనర్చెడు; పట్టణముల్లనని ఘోర
భూతములుసంచరించెడు ♦ పోల్కిఁదోచు॥ 8

(ప్రకా) నాయనా! ఈమాత్రమునకేమి భయము? సర్వబొబ్బిలి నాశనమై మిగిలియున్న యొక్కకుమారుఁడును బుస్సిచేఁ జిక్కియుండ నింకభీతియేమిటికి?

(తెరలో)

మా వేంకటలక్ష్మి యెచ్చట ? మా వేంకటలక్ష్మి యెచ్చట !

చి-వి—నాయనా ! ఆపలుకులెవ్వరివోకాని నాగుండెలు దడదడ లాడుచున్నవి.

బా—నాయనా ! బుస్సీసంకేతమునకున్న చినరంగారాయ దాసీ లక్ష్మిని వెదకికొనుచు నిటు వచ్చుచున్నాఁడు. స్వామిభయంబుచే మనికలఁగియున్న కన్నియుభయస్థానంబు లేయుచున్నవి. (అనిదగ్గఱకుఁదీసికొనును.)

(చినరంగరాయ ప్ర॥)

చి-రం—మా వేంకటలక్ష్మియెక్కడ? మా వేంకటలక్ష్మియెక్కడ ?

చి-వి—ఓరీ ! భ్రష్టుఁడ నైననా ! నన్నింతభయపఱచితివి ?

చి-రం—(తెరలో) ఏమిది ! మా సద్గ్రామంబుగ దానఁ ...చుచున్నాఁడే (ప్రకా) ఓవిజయనగరిబాలకా ! మీకుభయముక్రొత్తగాఁగల్గినదికాదా. చూడు.

సీ. భయముచేఁగాదె హైదరు ♦ పజ్జఁజేరె
భయముచేఁగాదెయాంబున్న ♦ పదముఁబట్టె
భయముచేఁగాదె చోరుఁడై ♦ శౌచమమ్మ
పదతెఱఁగు క్రొత్తదే ♦ భయముమీకు?॥ 9

విజ—(తెరలో) ఏమిది? ఈ బాలకులు తెగ ప్రేలాపించుచు, మా వీరాంబులను బయల్పెట్టుచున్నారే !

చి-వి—ఓరోరి ! గుర్విందాంధకార ! ఏమంటివి ?

గీ. శౌర్యహీనతఁ బోరాడఁ ♦ జాలకవని
వొల్ల నరులకునర్పించి ♦ హీనులగుచు
నా దగుమీ కేటిపౌరుషం♦బో నృశంస !
ఏల యీచాపు తెలివిసీ ♦ కింక నడుగు॥ 10

చి-రం——ఏమి! శౌర్యహీనతయా?

గీ. శౌర్యహీనతయోకాక ♦ శౌర్యమొక్క
కానఁబడకమ్మురమ్ము నా ♦ ఖడ్గధార,
మోసమొనరింపకున్న ♦ ముష్టి
యు పగానా పూర్వుల ♦ చండధార! ॥ 11

చి-వి——. కారులేక క్రూరమైలెన ♦ నకర్మ
ముగల్గిన పుట్టిన ♦ నిలువు మనిని
విజయనగరపు శౌర్యంబు ♦ విక్రమంబు
యంబ కోల్పోయి ♦ నేలకున॥ 12

(క్రిందుపడి యున.)

విజ —(కుమారునివారించి చిరంగారావుఁజూచి) ఓరి నిసుగా! ఇది
వినుము

ఆ. బున్నగుణంబు ♦ పూర్ణ మై వెల్ల
బ్రతి యుండికి ♦ మగుచు
నిరు జంపుట ♦ శౌర్యంబు రం
రబున్నఁజూచి ♦ యుండవలసె 13

కనయిన సంకేగుము.

( )

నాయనా! చినరంగరాయా! ఇటు రమ్ము.

చి రం— అమ్మా వచ్చుచుం వి. ఓ విజయరామా

సీ. కూర్చినిన టుంచు ♦ కులుకుఁబోకు
గొబ్బలిపు యు నందగు ♦ భూరియశుఁ
పాపరాయాగ్ర ♦ ప్రాణములనుఁ
గానిరా ముగోనుండు ♦ మున్నె ఉండగు॥ 14

అదియునుంగాక.

గీ. ధర్మమనునది ధారుణి ♦ దనరెనేని,
దైవమును న్యాయపుణ్యము ♦ లనరునేని,
కర్మసాక్షి సర్వంబునుఁ ♦ గాంచునేని,
నేనె బొబ్బిలిఁ బాలింతు ♦ నిజము నిజము॥ 15

(నిష్క్ర)

విజ— సతీమణీ! మనమిఁక పోవుదముగమ్మా. ఈతుచ్ఛునిమాటలకు మనమువిచారింపవలసినపనిలేదు.

గీ. వీర్యహీనుల కార్యంబు ♦ పెక్కులుండు
నర్ధజలపూరిత ఘటంబు ♦ ననుకరించి.
వీర్యఘనుఁడతి శాంతుడై ♦ వెలయుచుండు,
పూర్ణజలపూరిత ఘటంబుఁ ♦ బోలిసుమ్మి॥ 16

(అందఱును నిష్క్రమింతురు.)

పంచమాంకము.

సంపూర్ణము.



ప్రచండ బొబ్బిలి నాటకము.

షష్ఠాంకము.

(రాజామహలులోన పాపారాయఁడు, మద్దాల వెంకన్న, కాసా రాముఁడు ప్ర॥)

పాప—(విచారము) రామా!

గీ. రంగరావును వేఁగళ్ళ ♦ రావు లేసి
పాడుబొబ్బిలికెల్లఁ ♦ గాలుపడుదు?
నాఁటకట! సర్వనాశము ♦ బగుట నెఱుఁగ
నిల్లె బొబ్బిలిపాటొ ♦ నెఱుఁగ నెఱుఁగ 1

హా! హా! రంగారాయ భూపాలకా!

శా. హాహా! శౌర్యహిమాద్రి! లోకనుత శౌర్యస్థైర్య! రంగాధిపా!
బాహాశక్తినరాతివీరగణముల్ ♦ బల్మారుఁబోకార్చు వా
ద్రోహాకారులు నిన్ను నన్యాయముగన్ ♦ దూలించిరే! బావ! నీ
దేహంబక్కటవల్లకాటఁ గనెనే! ♦ వీరోత్తమా! ధాత్రిలోన్॥ 2

ఆహా! బొబ్బిలిపట్టభద్రా! నీకెట్టిగతిగల్గినది?

ఉ. శాంతహిమాద్రి! నిన్నుఁగని ♦ సంతసమందుదుమంతెకాని నీ
శాంతమిటుల్వినాశమును ♦ సల్పునటంచును నెంచమైతి, మి
ట్లింతటిలోన బొబ్బిలిపు ♦ రీశ్వరమెల్ల నశింపనెయ్యె నా
పంతములెల్ల గల్లలయి ♦ పౌరుషముల్నశియించె బోయికన్॥ 3

బావా! వేంగళరాయా! నేనుండియు నీకు లేనివాఁడ నయితిని తండ్రీ!

క. నాబావపాపరాయఁడు
తాబోకార్జును నరాతి ♦ ధరణీశులకు
చోబావ! యాశపడితే
నిభావంబుననుగాని ♦ నిష్ఫలమయ్యెన్ ॥ 4

రాము—దేవా! ఊరడిల్లుఁడు.

వెంక—మహారాజా! ప్రశాంతిఁజెందవలయును.

పాప—(వినకయే) అయ్యో! మల్లమదేవీ! నాసోదరీ!

మ. నిను నాక్రూరుఁడు రామరాట్టులుఁడు తా ♦ నిందింప; ఖేదంబునన్
ననువీక్షించి విచారమందఁగ. మహా ♦ వ్యాఘ్రగర్జనోద్రగతన్
ఘనశౌర్యంబునవానిఁగ్రుంతునని ఏ ♦ ప్రతిజ్ఞన్నున
గ్గినగానియటుఁజేయలేనయితి; నం ♦ చించెంగ దాయీశుఁడున్ ॥ 5

రామా! నాతోడ సోదరియేమియు జెప్పుమన లేదా!

రాము—బాబూ! నావకాశమెచ్చటనున్నది? అమ్మగారికి వెంకయ్యగారు ఖడ్గమిచ్చిరని వినినంతనే నేనంతఃపురమునకుఁ బరువెత్తితిని. అప్పటికప్పుడే సోదరిఘోరకృత్యమొనర్చుకొని ప్రాణావసానమునం దుండెను. శరీరమెల్ల రక్తమున మునింగి పోల్పరాదయ్యెను. అప్పుడు దేవినన్నుఁగాంచి యేదో చెప్పఁబోవుట కారాటపడుచుండఁగనే ప్రాణములు పోయినవి.

పాప—హా!హా! ఎంతఘోరమును వినుచున్నాడను!

గీ. నీకు బలవద్రిపుండైన ♦ నీచుఁగ్రుంప
నేనువత్తునటంచు నీమానసమున
నాశబొంది రిపువధంబు ♦ నాలకింప
కుండ మృతిజెందుటకు నెంత ♦ కొందల వడితో ॥ 6

గీ. అక్కటా! నిన్ను దుర్భాష ♦ లాడినట్టి
ఖలుని నాల్కను సునిశిత ♦ ఖడ్గధార
కోసి చూపెద నీకంచు ♦ బాసఁ జేసి
నిష్ఫలుఁడనైతి దుర్విధి ♦ నియతిఁ జేసి॥ 7

ఆ. తల్లి! నిన్ను నన్ను ♦ దలపోసి యవసాన
కాలమందు నాత్మ ♦ ఘనతరముగ
నెంతయార్తపడితో ♦ హీనుఁడా నారాము
నెంత తిట్టితో య♦హీనముగను॥ 8

రామా! కుమారుఁడు బుస్సీ కడనున్నాఁడనియా చెప్పితివి? ఎవ్వరైన నా బాలకునిఁ గూడ సంహరింపరు గదా?

రాము—దేవా! బుస్సీ కరుణాళుఁడై యున్నాఁడని సైనికులు చెప్పుకొనుచున్నారు.

పాప—రామా! అవును. ఇంక బుస్సీ నిర్దోషుఁడురా!

సీ. ఆత్మసామ్రాజ్య సం♦స్థాపనాకార్యమునకై
పాశ్చాత్యుల ననుజ్ఞఁ ♦ బడసినాఁడు
పాశ్చాత్యుచే నంపఁ♦బడిన ద్విభాషి ల
క్ష్మన్న సహాయంబు ♦ గాంచినాఁడు
చనుదెంచియును నాంధ్ర ♦ సార్వభౌముల నెల్ల
దయఁ జూడ రక్షింపఁ ♦ దలఁచినాఁడు
ఎంచి విజయరామ ♦ కృతమాయచేఁ జిక్కి
బొబ్బిలిపైఁ బగఁ ♦ బూనినాఁడు
హైదరును రామహంతకుఁ ♦ డాడినట్టి
పగ్గెలకు నెల్లఁ దాఁ జెవి ♦ యొగ్గినాఁడు
తెలియక యొ బుస్సి మనకింత ♦ దెచ్చినాఁడు
కాని, సహజంబుగ నతండు ♦ ఘనగుణుండు॥ 9

రామా! ద్విభాషి లక్ష్మన్న మన కెంత యపకారి యైనాఁడురా!

చాపక్రింది నీటివలె తెలియరాకుండ నపకారముం జేసినాఁడు. వీఁడుకూడ విజయరామునికడ నేమైన లంచముం గైకొనలేదా!

వెంక—బాబూ! గైకొనటకేమి? మొదట లక్ష్మన్నయే లంచముగైకొని హైదరునకును విజయరామునకును సఖ్యముంగల్పించినాఁడఁట!

పాపా—హా!హా! క్రూరకర్మా! లక్ష్మన్నా!

శా. మూసాబూసి, త్రిలింగరాజ్యము గనన్ ♦ ముట్టించఁ బాచ్ఛాపు, తా
మోసంబేమియుగల్గకుండగ నధ♦ర్మున్ని న్నుఁ గోడిచ్చెఁగా
దోసంబంచుఁ దలంప కీగతిని, గో♦త్రుల్ ప్రివా వేమిరా
నిసర్వాంగకముల్ కరాసిగొని ఖం♦డింతుఁ వడిన్ దుర్మతీ॥ 10

రాము—బాబూ! కాలయాపన మెందులకు? ఎంతసేపిట్లువిచారించిన నేమి లాభమున్నది? అనంతర కర్తవ్య మాలోచింపవలయును.

వెంక—దేవా! క్రూరాత్ముఁడగు విజయరామరాజుని సంహారము నకై సోదరిమల్లమ్మహృదయము స్వర్గమునందుఁగూడ నస్థిమిత మై యుండునేమో కావున, వేగముగ శాత్రవులను సంహరింత ము రండు.

పాపా—ఓరీ! ఇంకేటిశత్రుమారణము? ఇంకేటిప్రయత్నము?

ఉ. రంగనృపాలకుండు సుర♦రాజ్యపథంబుచుఁ జేరినాఁ డునన్
వేంగళరావు స్వర్గపుర ♦ వీథిఁజరింపఁగ నేగుదెంచెనన్
భంగముఁజెంద వెల్మనర ♦ పాలకబృందముసర్వ; మేటికిం
కంగదనేచ్ఛ నెవ్వరికిఁ ♦ గాంతురుసంతస మిట్టివేళలన్॥ 11

క. పాపారాయఁ డరాతులఁ
బాపెందరి వేచియుంచు ♦ బావలుమదిలోఁ
బాపాత్ములరులపైఁగల
కోపానలమెల్లబాపు ♦ కోలేరుగదా!॥ 12

ఇట్టియెడ శత్రుమారణ ప్రయత్నముకన్న ననుచితములేదు గానగా! వెంకనా! ఇటువినుఁడు.

గీ. భర్గదేవాలయ విభాసి ♦ వారణాసి
ఘోరపాపచ్ఛదఖరాసి ♦ వారణాసి
స్వర్నదీతీర సంవాసి ♦ వారణాసి
భవ్యతరసాధరాస శ్రీ ♦ వారణాసి॥ 13

ఇప్పుడట్టికాశీయాత్రయే సర్వోత్కృష్టమని తోఁచుచున్నది. కావున నిప్పుడునా విధ్యుక్తకర్మమునువినుఁడు. (శోకముతో) రామా!

ఉ. ఏభువనైకవీరవరు ♦ నెల్లరిపుల్గని కన్ను గుట్టగా
విభుఁ గేంద్రవైభవ మహీస్థలికిన్ ముదమందబట్టమున్
శోభదలిర్పఁగట్టితినొ ♦ సూతకమున్వడిఁబూనియిప్పుడా
వైభవమూర్తికిచ్చెద నివాపజలంబును దుఃఖమందుచున్॥ 14

గీ. భండనంబునగతిమాలి ♦ పడినయపుడు
గొంతులోఁ జిక్కుబడనీక ♦ కొనఁగలేని
పరమదౌర్భాగ్యజన్ముఁడ ♦ పాపరాశి
తనదుబాంధవులకుఁ దిలో ♦ దకములీయ
నిద్దపడినాడు సూతుఁడ ♦ సిగ్గులేక॥ 15

రాము— మహాప్రభూ! దుఃఖమువలన కార్యవినాశనమే ఫలమగును. ఇపుడు మన మెంత త్వరపడిన నంత మంచిది.

వెంక— దేవా! శత్రువులు పెనుకోటనాక్రమింప నున్నారు. విజయరాముఁడు గొబ్బిలిలోన పట్టభద్రుఁడు గాకపూర్వమే—

పాప— వెంకన్నా! మీప్రయత్నములేవియునాకు బాగుగలేవు. "కాశ్యాంతుమరణాన్ముక్తి" యని యుండుటవలన పాపఫలాంతమగుని రాజ్యాపేక్షనువదలి నేనుశాశ్వతముక్తినే యభిలషించి కాశీప్రయాణమును స్థిరపఱచుకొని యున్నాను. బుస్సీయనుగ్రహించునేని చినరంగారాయుని దీసికొనివచ్చి మీరీరాజ్యములోఁ బట్టముఁగట్టుఁడు. రామా! రంగారాయాదులకు దిలోదకములను వదలుటకై పుణ్యోదకములం దెచ్చితివిగాదా ?

రాము—చిత్తము.

పాప—(జలంబులుపట్టి.)

ఓరంగారాయరాజచంద్రా! బొబ్బిలిపురాధినాయకా! బావా!!

ఉ. చిన్ననాటనుండి, కడు ♦ ప్రేమమున న్ననుఁ జేరఁదీసి, నీ
కన్నకుమారుకంటెని సుఖ♦ప్రదవృత్తుల పెంచినావు నీ
కన్నగురుండు దైవమును ♦ గల్గునె నాకిఁక రంగరాయ నే
నెన్ని యొనర్చినన్ ఋణమొ♦కింతయు నేయెడఁ దీర్పలేనుగా! 16
గీ. ఆపదకునడ్డుపడెదనం ♦ చాసఁబొంది,
పెంచితివి యిన్ని నాళ్ళు నీ♦ప్రేమనన్ను
అట్లొనర్పజాలక నీయ♦నంతరమున
విడువఁబాల్పడితి నివాప ♦ జలముఁగొనుమ॥ 17

(వదలును.)

మఱఁదీ, వేంగళరాయా!

ఉ. వీడని ప్రేమ పెంపున, న♦నేదగలిన్నిక లాబునారినా
శోకమునుబడనైవ మలఁగి ♦ మిత్త్రరిపువ్రజబాణపంక్తులన్,
వీడితివి ప్రాణములు ♦ వేంగళరాయఁడ! నీకు నివ్వియే
నీళులు వీడుచుంటి గుణ ♦ నీరధి! నివాపముఁ గ్రహింపుమా॥ 18

(వదలును.)

ఓ యనన్యగొల్లివీరవరసహస్రములారా.

గీ. కూల్చినారలము ; నెత్తురు ♦ కూడఁగుడుచు
టవనిలోన నుత్కృష్టకా♦ర్యంబుగాదె ;
వీరులై స్వర్గ మేగిన ♦ మీరె ఘనులు
వదలుచుంటిని గొనుఁడు ని♦వాపజలము॥ 19

(వదలును.)

అక్కా! మల్లమాంబా! నీ కేమని సమాధానముఁ జెప్పి తిలోదకంబులను వదలఁగలను? తల్లీ!

ఉ॥ కుంకుమబొట్టువోయెనను ♦ గొంక, విభృతి కేను నిత్తు ; నీ
కుంకతనంపువంతజన ♦ కోమలగాత్రిరో! యన్నయట్టియా

పంకిలచిత్తునాల్క పరి ♦ పంధులు సూడఁగఁగోసికోసి నీ
వంకినునిల్పఁగాసమయ ♦ వాక్యములాడితి నోడిపోయితీ॥ 20

(ఆకాశమువంకఁజూచి)

గీ. అక్కనో! యిదిగో! ద్వితీయ ప్రతిజ్ఞ
విజయరామునినాల్కను ♦ వేయిచీల్క
లుగనరులఁగోసి స్వర్గస్థ♦వైననీమ
నఃప్రియంబొనరించెద ♦ నమ్మ మమ్మ॥ 21

అక్కా! మల్లమాంబికా! (దోసిలిపట్టి.)

గీ. తల్లివలెనన్నుఁబెంచితి
చెల్లీ! చిననాటనుండి, ♦ చెల్లబుణ బుఁ
చల్లగ గడచితివమ్మా!
మల్లమ్మా! కొనుము! నివాపజలంబుఁ 22

(వదలును.)

రామా! వెంకన్నా!

రాము } స్వామీ!
వెంక }

పాప— ఇప్పు విజయరామరాజచ్చట నున్నాఁడురా!

రాము— బాబూ! ఇంకను, కోటలో నడుగుపెట్టలేదు. రేపు కాఁబోవు పట్టా, భిషేకమునకై విజయనగరమునుండి భార్యను పిలిపించుకొనినాఁడు. పిల్లవారినంతనే బుస్సీ యాయనకు మన బొబ్బిలిపట్టణమును సమర్పించెను. పీనులు బాగుచేయింపఁబడుచున్నవి—

పాప— (క్రోధముతో) ఏమీ! బొబ్బిలిలోన తుచ్ఛుండగు విజయరామునకు పట్టాభిషిక్తుండగునా? రావువంశభూనాథమహాపవిత్రమగు సింహాసనముపై నీచుఁడగు నొక్క రాజాధముండధిష్టింపఁ దలచినాఁడా పాలిశుఁడు! ఆఁ! సింహపీఠమునధిష్ఠించుటకు వేసడ వర్హమయునదా!

క. తెలతెలవాఱెడులోపల
తలప్రాలకయున్న నేల♦ధరణీశునకున్
ఖలునకు బొబ్బిలిపురమో
యలశమనుపురంబొ నిలయ♦మగు నేగాంతున్ ॥ 23

వెంకన్నా! రాముఁడా! విజయరాముని నాల్క వేయిచీలి కలుగాఁజీల్చి స్వర్గస్థురాలయిన నాసోదరికి మనఃప్రీతింగల్పింతు నని ప్రతిజ్ఞఁజేసినాఁడను. కావున కాశీయాత్ర సంక్షేపించి కారాడమీఁదుగా బొబ్బిలికి దారిఁదీయుఁడు. సగమురాత్రికే మనము బొబ్బిలికిఁ బోవలయును. సర్వజనులును. మనము కాశీయాత్రకే పోవుచున్నామని యెఱుంగవలయును.

గీ. గురుతరక్షుధా ర్తినల్లాడు ♦ గుడ్లగూబ
యేగతినిఁ గాకసంతతి ♦ నిల్గఁజేయు
గురుసుతుఁడు క్రొవ్వ దేయుఁడు ♦ గూల్చెనోలి
నటుల విజయరాముని కిను♦క్కనగ గ్రుంతు. 24

ఆ. వినుము సామదాన ♦ భేదంబులెవ్విధి
నుపచరింపవచ్చుఁ ♦ గృపణులదెస
నొనర దండమే ప్ర♦యోగింత నిఁక మీఁద
దుష్టజనులపట్ల ♦ దురగమేలు॥ 25

కావున మన మొక్కమాఱు మన యిష్టదైవతమగు మహాశక్తి నిధ్యానించి మఱిపోవుదము

వెంక } దేవర చిత్తము.
రాము }

(ముగ్గురు ధ్యానమభినయించుచున్నారు.)

దండకము.

శ్రీమన్మహాదేవదేవీ! మహాశక్తి! కాత్యాయనీ! విశ్వవిశ్వావతారీ! ప్రపంచప్రభాసర్వచైతన్యసంధాయకీ! లోకరక్షాతి సద్గుణతన్వానునున్ సర్వపద్మోద్భవాండాదులన్ గాచు సౌమ్య

స్వరూపంబునన్ సర్వరక్షో వినాశోగ్ర రూపావతారంబునన్
సద్విశాలాత్ములన్ భూరివిశ్వాకృతింబూని మమ్మెప్పుడున్నీవు రక్షింతువో దేవదేవీ! స్వయంభూ! దురాసంధుడైనట్టి యారామరాజున్ వడిన్ని టడంపంగ మేమేగుచున్నార మీరాజేయి మాకెప్పుడున్నీడవైయుండి మాకార్యమున్దార్చి రక్షింపు మమ్మా! నమోదేవ దేవీ! నమో! యాదిశక్తీ! నమస్తే! నమస్తే! నమః. 26

పాపా—(మూర్ఛిల్లి నిద్రలో) తల్లీ! మల్లమదేవి! నీవేశక్తివనుచున్నావా నీవే మావెనువెంటవచ్చి కార్యసాధనం బొనర్తువా తల్లీ! స్వర్గస్థురాలవైన నీవెట్లువచ్చితివమ్మా!! (ఉలికిపడి లేచును)

వెంక-రాము—మహారాజా! మహారాజా!!

పాపా—రామా! వెంకన్నా!!

వెంక-రాము—స్వామీ! ఇదేమి కలువరించుచున్నారు.

పాపా—ఓరీ! కలువరింతకాదురా! ఇప్పుడక్కడ కాన్పించి తానేశక్తినని యు తానేయీపోరునమనకు కార్యసాధనం బొనర్చుననియు నానతిచ్చినదిరా!

వెంక—దేవా! ఇది మనకువరమే!

రాము—అయ్యో! ఆయమ్మప్రాణము లాపాపన్నునిపట్ల నెట్లుకొట్టుకొనుచున్నవో!

పాపా—ఇంక లెండు

శా. సిద్ధించెన్మనయీప్సితావళి మహా ♦ శ్రీమెల్లనుంబాసినన్
వృద్ధింబొందినయెల్లవారలును వి ♦ ద్వేషాళిచేఁగూలినన్
యుద్ధంబేటికి నర్ధరాత్రమున మా♦యోపాయముంబూను సం
బద్ధాటోపతఁద్రుంతు రక్కసుక్రియన్ ♦ బాపాత్ము నారామునిన్॥ 27

(అందఱును నిష్క్రమింతురు)

షష్ఠాంకము సంపూర్ణము.



ప్రచండ బొబ్బిలి నాటకము.

సప్తమాంకము.

(బొబ్బిలిలోని విజయరాముని డేరా విజయరామరాజు నిద్రించుచుండఁగా, పాపారాయుఁడు, రాముఁడు, వెంకన్న ఖడ్గహస్తులై ప్ర॥)

పాపా——రామా! వాఁడే కాదా విజయరామరాజు?

రాము——దేవా చిత్తము.

పాపా——వెంకన్నా! నీ వావలి ప్రక్కకుఁ బోయి వచ్చి, యీతనికిఁ బాట్లు పడుచుండిన కావలివాండ్రనిరువురఁ జంపివేయుము. రాముఁడా! నేనుతిన్నగా, గుడారములోనికిఁ బోవునట్లు గుడ్డఁ జింపుము.

వేంక, రాము——(అట్లు చేయుచున్నారు.)

పాపా——(పెద్దకంఠముతో) పులి. పులి. పులి. పులి. బొబ్బిలిపులి, బొబ్బిలిపులి. పులి. పులి. పులి. పులి. (కేకలు వేయును.)

విజ——(కలవరపడి లేవఁబోవుచున్నాఁడు)

పాపా——(విజయరామరాజు పైకురికి.) ఓరోరీ! కపటాత్మకుఁడా! విజయరామా!

స్రగ్ధర.

ఓరోరీ! క్రూరచిత్తా! మొదలుమఱచి మాయూర నిద్రించుచుంటే
పారుంబోతా! మదీయోద్భటకరగతశుంభద్వరాసిప్రభాప్తిఁ

ఘోరంబౌ ఘోరకూలుఁ ;♦ కుమతి తెలిసి తే ♦ క్రూర! నన్యాపరాయుఁ
భీకరంబుల్ గావుసుమ్మా! ♦ మిరుకుమగడవేఁ ♦ వేగఁబోరంగరమ్మా॥ 1

చ. ఘనకముపోలె మాపురము ♦ జొచ్చి, దురాత్ములఁదోడు దెచ్చి, స
ద్ఘన భుజవిక్రమోన్నతుల, ♦ గారియఁబెట్టితివా ? నరాధమా !
ఘనతర ఖడ్గధారి, నిరు ♦ ఖండములం బొనరింతు ; చూఁడుమీ
యని మొనసి నతాత, యెవఁ ♦ డక్షము నచ్చునో ? యిప్డుపిల్వుమా॥ 2

చ. తెలుఁగ ఖింగరాజ ! ఘన ♦ దోర్బలవిక్రములైన, రావువా
రలగని యోర్వఁజాలక, ప ♦ రాసుల తేనికి బోధఁజేసి, మా
యలుగ నుఁబన్ని, వీరులను ♦ మంచనఁగాలిచి ; పట్న మేలుకో
దలచితివే దురాత్మ ! విత ♦ థంబగు నితలపింకగాచుకో॥ 3

ఉ. కొంటెతనము లెన్ని యోరవికి ♦ క్రోధముఁబుట్టఁగఁజేసి బుస్సినిఁ
భండనభూమికిన్ దపి ♦ పాపములంబదికోట్లుసేసి నే
నొండొక చోట నున్నతఁ ♦ నూహ సెలవిచ్చె ? పారరావు ; నీ
గుండెలు వ్రక్కలించు న ♦ కోక యిట్లుల్మిరి పొందినావురా॥ 4

ఉ. ముండవదైన చోభృతిక ♦ మోసము పురంబుల నిత్తునంచు దో
ర్దండపరాక్రమోన్నతుని ♦ తమ్ముని గానక ; మల్లమాంబనా
భండనపూర్వకాలమునఁ ♦ బల్కితి విప్పుడు ముండమోయుటే
రండకు వ్రాసియున్న కర ♦ రంబు తలంపుము ! నీవు వచ్చినఁ॥ 5

ఆ. మాయఁజేసి మముఁ ♦ బఱచి చంపితి రెల్ల
. వీరవరుల మీరు ♦ భీరుగాచు,
కీర్తి కీర్తినఱచి ♦ కీర్తిఁ జెందెద నిన్ను
గూల్చి కాయలెల్లఁ ♦ గుమిలిపోవ॥ 6

గీ. నాఁడు చిత్రకూటాద్రిపైన పుడు నేను
చేసినట్టి పంతంబులు ♦ చెల్లె నేఁడు.
అల్ల బొబ్బిలిపట్నమో ♦ యమపురంబో,
కావలయునీకుఁ దెల్పుమో ♦ కఠినచిత్త॥ 7

క. బొబ్బిలి బెబ్బులి నెఱుఁగక,
నిబ్బరమెంతేనఁ బూని నీచుఁడ! నీవీ,
బొబ్బిలి నేలఁ దలంచితె!
బొబ్బిలి బెబ్బులి స్వజీవములం గొనుండగు॥ 8

గీ. కాలు సేతులు తెగి ముక్కలుగఁ జేసి,
గ్రద్దలకును గాకులకును రామబంధు
ఫలకొగరవైచి కాంచెద పలలసమితి;
భూతకోటిని సంతృప్తిఁ బొందఁ జేతు॥ 9

క. ప్రక్కను బల్లెంబై ని
న్నుక్కడఁ చెదు పాపరాయఁ డుండఁగ నిటనో
ద్ముక్కడి! కులికెద వేలా
ముక్కలు ముక్కలుగ ఖడ్గమునఁ గావింతున్॥ 10

గీ. లంచమిడి హైదరునకు బోధించుటయును,
సజ్జనుల నధర్మంబుగఁ జంపుటయును
అపుడు మల్లమదేవికి నాపువార
కతన పాపమై నిన్నుఁ జంపుఁ గాక! నేఁడు. 11

(గుండెలపై గ్రుద్దుచున్నాఁడు)

విజ—(నెత్తురు గ్రక్కుచున్నాఁడు)

పాపా—ఛీ! క్రూరాత్ముఁడా! నిన్నొక్కమారుగ ప్రాణములం దీసి చంపఁగూడదు. నిన్ను చిత్రవధఁ జేయవలసియున్నది.

విజ—(ఆయాసముతో) ఛీ! పాపయ్యా! ఛీ! నీ శూరత మాడినట్లయున్నది. అర్ధరాత్రంబున దొంగపోటున నిద్రించువానిం జంపుట శౌర్యమా?

పాపా—ఏమీ! దొంగపోటేమి? ఆఁ!

గీ. దొంగదారిని దెచ్చుట కష్టబుద్ధి
న్యాయమే! కల్లలనుఁ జెప్పి న్యాయపరుల

గెడపుటయున్యాయమయ్యెనే ♦ కడుపుమంటి
కలియఁబడినిన్నుఁజంపినఁ ♦ గాకయున్నె?॥ 12

విజ.—(పెనఁగులాడుచు) ఒక్కింతసళ్ళు వదలితివేని నాశౌర్యముం గనుఁ బఱచియుందును. ఆదమఱచి నిద్రించుచుంటచే—

పాప.—(నొక్కిపట్టి) ఓరీ! ఏమిగింజుకొనియెదవు? ఒక్కక్షణములోఁ జచ్చువాని కాదమఱచి నిద్దురరాదా! ఇఁక చిరకాలనిద్రాసౌఖ్య మనుభవింపవచ్చును. (ఎలుఁగెత్తి) ఓ సేనాసమూహములారా! వినుఁడు.

ఉ. ఏన్నృపసూనుఁ డాశ్రితులిపు ♦ నీశ్వరము న్నశియింపఁజేసెనో
మానితరాజపుంగవుల ♦ బంధుల నెవ్వఁడు బాపె పందయై
హీనుఁడు వాఁడెచిక్కె; మద ♦ హీనభుజార్గళపంజరంబునన్
ప్రాణములూడఁగ నిమ్మునఁ ♦ పానముఁ జేసెదఁ జూడుఁడిందఱున్॥ 13

(గుండెలు బ్రద్దలు చేసి రక్తముఁ ద్రాగుచున్నాఁడు)

విజ.—(మూర్ఛిల్లుచున్నాఁడు)

పాప.—గీ. అక్కగారికిని ♦ నతిప్రీతిపాత్రుఁ గూడ
మనునాల్కఁగోతు ♦ నీచకర్మ
సరిగనంతెపైన ♦ సర్వావయవములు
తఱిగివిడచువాఁడ ♦ దయ్యములకు॥ 14

(నాలుకఁగోసి చిత్రవధఁ జేయును)

గీ. దుష్టవిజయరాముండను ♦ దున్నపోతు
నడచిముక్కలు చేసి ద ♦ య్యంబులకును
కాకులకును గ్రద్దలకు ర ♦ క్తంబుమాంస
మిపుడు విందొనరించినే ♦ నేగువాఁడ॥ 15

(కండలు వెడఁజల్లుచున్నాఁడు)

గీ. దహనసంస్కారకర్మయే ♦ మహినినీకు
లేకయుండును గావుత ♦ నీకునీళ్ళు

నొసఁగువాఁడేని వెనుకఁడులే • కుండుగాత
నీతనువు ఢాకినులకుఁ దిండి • యగుఁగాత॥ 16

రామా! వెంకన్న! మీరీవిజయరాముని ప్రేవులను మాలికలనుగా ధరించి పాపారాయఁడు వచ్చి విజయరాముం జంపినాఁడనోయని పెద్దగాఁ కేకలు వేయుఁడు.

రాము—చిత్తము.

వెంక—మహాప్రసాదము. (అట్లు ప్రేవులు ధరింతురు)

(ముందు తెరపడును)

(తెరలో)

ఓహో! సైనికులారా! పాపారాయఁడువచ్చి విజయరాముని వధించినాఁడహో!!

(మరలఁదెరలో)

కోట్ తే! పకడో! పకడో! మారో! మారో! లాహుఖా! లాసూ! బిస్మిల్లాల్! అల్లాహో! పకడో! పకడో! మారో! మారో! అల్లాహో! అక్బర్

(అప్పుడు పటాక్షేపముగా పాపా॥ రాము॥ వెంక॥ ప్ర॥)

పాపా—క. ఇపుడత్యుగ్రబలంబున
నృపశుంజంపితినిధాత్రి • నేనేసుంత
పాపారాయఁడఁనేనే
పాపారాయండ; నేనె • పాపారాయుఁ॥ 17

రామా! వెంకన్నా! అదిగో దుష్టుండగు హైదరుసేనలంబురస్కరించుకొని వచ్చుచున్నట్టున్నది. మనమిప్పుడే వారురాకమున్న స్వర్గంబునకుదారిఁ జూచుకొందము. రంగారాయనిమలు లేక హీనమైన భూమిపై మన కేమున్నది.

(తెరలో పెద్ద కలకలము.)

పాపా—రామా! మనపని గాని త్తము.

ముగ్గురు—(ధ్యాన మభినయింతురు.)

పాపా—(కత్తినిఁ బట్టుకొని)

సీ. అనిశమును ధర్మచిత్తుండ ♦ నగుచు నేని
బొబ్బిలి బెబ్బులి యను పేరుఁ ♦ బొందితేని
ఖడ్గరాజమ! నీవు నా ♦ కంఠ మిప్పు
డొక్క వ్రేటున దెగ నేయు ♦ బలిమిమీర॥ 18

(మువ్వురును పొడుచుకొని భూమిపై నొరగుదురు)

(అప్పుడు ఝాసిలక్ష్మన్న, బుస్సి, హైదరు ప్ర॥)

బుస్సీ—లక్ష్మన్నా! పాపారావు చచ్చెనని నాతోఁ దొంగవార్తలు చెప్పిన పాపాత్ముఁడవు నీవేకాదా? ఛీ! ఛీ! దుర్మార్గులారా! మీ ముగ్గురిమాటలువిని నేను ధర్మాత్ములగు బొబ్బిలివారిం జంపితిని. ఇప్పుడా పాపారాయుని నాకుఁ జూపుఁడు. ఆతనికిఁ బొబ్బిలినిచ్చి మిమ్ముల నేనుఁగుకాలిక్రింద మట్టించెదను.

లక్ష్మ—(వణకుచు) మహాప్రభూ! ఇదియంతయు విజయరాముని మాయగాని మేమెఱుఁగము.

హైద—లక్ష్మన్నా బోలినాకాత్ అచ్ఛాబాత్ మహారాజ్,

(ముగ్గురు నడతురు).

బుస్సీ—(పాపారాయుంజూచి తనలో) ఆహాహా! వీరరసావతార మగు నీమూర్తి నాకే యెంతవెఱపుగొల్పుచున్నది. ఛీ! పాపాత్ములారా! విజయరామ హైదరులారా! నన్ను నిష్కారణముగా వంచించితిరిగదా! (ప్రకాశముగా) పాపారాయా! నమస్కారము.

పాపా—(కన్నుల తెరచి సలాముచేయును.)

బుస్సీ—మహాత్మా! నన్ను క్షమింపుము. నే నేమియు నెఱుంగక యింతఁ జేసితిని. మీ రిట్టి స్వాభిమానులును శూరులు నని తెలిసి యున్నచో మీసహాయము నే నాదియుఁ గోరుదును. నాపశ్చాత్తాప మిప్పుడు వర్ణింప లేను. మహానుభావా! ఈసర్వనాశకరకృత్యమునకు నాకేమి ప్రాప్తియున్నదో!

పాపా—(హీనస్వరముతో) అయినపని యయినది. ఇప్పుడు విచారించినలాభము లేదు. మాకాలగతికి వ్రతినిమిత్తమాత్రుండ వయితివి గాని నీ నేరమేమియును లేదు. ఈ రాత్రులను హైదరు లక్ష్మన్నలను చంపక పోయితి నను విచారముమాత్రము నాకున్నది. అయిననేమి? నా ప్రబలశాత్రవుండు వధింపఁబడియె. ఇప్పుడు నా మేనల్లుని చినరంగరావును పట్టాభిషిక్తునిఁ జేసెదనని నీవు వాగ్దత్త మొనరించినచో నాప్రాణములు సంతసముగఁ బోవును.

బుస్సీ—అట్లె యొనరించువాఁడను. ఇంకను నీ వలయున దేమైన నున్నదా?

పాపా—ఇట్టిసమయమున నాకు కోరదగిన దేమియున్నది? జగద్హితముఁ గోరి భగవాను నిట్లు ప్రార్థించువాఁడ

గీ. రాజతిలకు లన్యోన్యవైరంబు వదలి
కూర్మిఁ గాపున! మిత్రులై యుండ్రు గాత
జనులు, ధరపాడిపంటల మనుచుఁ గాత
యాకథను కవీంద్రులు రచియింత్రుగాత 19

బుస్సీ—తథాస్తు.

(అందఱు నిష్క్రమింతురు).

గద్య. సోమరాజు రామానుజరావుచే రచింపఁబడిన ప్రచండ బొబ్బిలి నాటకమునందలి సప్తమాంకము, సర్వమును సంపూర్ణము.

15092